సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 26 అక్టోబరు 2024 

## ఎనర్జీ ఎఫిషియన్సీపై సీఎం చంద్రబాబు సమీక్ష




3 లో...

**గాడిలోకి నిర్వీర్యమైన వీధిదీపాల నిర్వహణ**

**రూ.150 కోట్లు విడుదలకు సీఎం అంగీకారం**

**55 వేల అంగన్వాడీ కేంద్రాల్లో ఎలక్ట్రిక్ ఇండక్షన్ స్టౌల వినియోగానికి నిర్ణయం**

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

**ఎమ్మెల్యే ఏలూరి ప్రజాదర్బార్‌కు విశేష స్పందన - ప్రజల రాకతో కిక్కిరిసిన క్యాంపు కార్యాలయం**

**గత ఐదేళ్ళు సమస్యలను గాలికొదిలిన వైసిపి - ప్రజల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం**

**'ప్రజాదర్బార్'లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి**



ప్రజల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి



మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ ప్రజా దర్బార్‌కు ఉదయం 9 గంటల నుంచే ప్రజలు కార్యాలయానికి చేరుకున్నారు. గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో మమేకమై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించారు. పలు సమస్యలను యుద్ధ ప్రాతిపాదికన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా రెవెన్యూ, రహదారులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, మంచినీటి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. గత అయిదేళ్లు పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయి. పెండింగ్ సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసేలా అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్ కో, హార్టికల్చర్, అగ్రికల్చర్‌లోని వివిధ శాఖల అధికారుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో గత ఐదేళ్లు అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కూటమి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమానికి

మిగతా 3లో



## కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు సంప్రదింపుల కమిటీ సభ్యునిగా మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు సంబంధించిన సంప్రదింపుల కమిటీ సభ్యునిగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం నియామక ఉత్తర్వులను విడుదల చేసింది. ఈ సందర్భంగా మాగుంటకు పార్టీ శ్రేణులు, అభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి.

# నీటి సంరక్షణ మనందరి బాధ్యత

**భూగర్భ జలాల పెంపునకు చర్యలు చేపట్టాలి**

**కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములు చేసి నీటి సంరక్షణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో జిల్లా నీటి యాజమాన్యం సంస్థ ఆధ్వర్యంలో భూగర్భ జలాల పెంపుకు చేపట్టాల్సిన నీటి సంరక్షణ చర్యలపై ఎంపిడిఓలు, ఈఓపిఆర్‌అండ్‌ఆర్‌డి, ఎపిఓలు, ఎపిఎమ్‌లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, సంబందిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అంటే నీటి సమస్య జిల్లాగా గుర్తుకు వస్తుందని, ఆ అభిప్రాయాన్ని మార్చేలా జిల్లాలో అన్నీ వర్గాల ప్రజలను భాగస్వాములు చేసి భూగర్భ జలాలు పెరిగేలా నీటి సంరక్షణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లాలో మొత్తం 57 గ్రామాలలో పరిమితికి మించి భూగర్భజలాలను వినియోగించినట్లు గుర్తించడం జరిగిందని, వీటిలోని కొన్ని గ్రామాల్లో రిలయన్స్ ఫౌండేషన్, సార్డ్స్, ఎఫర్డ్ సంస్థలు ఇప్పటికే అధ్యయనం చేసి వాటర్ బడ్జెట్

మిగతా 3లో











# మీ కుటుంబానికి కొండంత అండ

**టిడిపి సభ్యత్వ నమోదు ఉద్యమంలా చేపట్టాలి**

**రూ.100 సభ్యత్వంతో రూ.5 లక్షలు ప్రమాద భీమా**

**సభ్యత్వంపై అవగాహన కల్పించి నమోదు చేయించండి**

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ క్యాడర్‌కు పిలుపు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అంటే అది కేవలం గుర్తింపు మాత్రమే కాదని, ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, ముఖ్యనాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రధాన్యతను వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు సభ్యత్వ నమోదుపై దిశా నిర్దేశ్యం చేశారు. తెలుగుదేశం పార్టీలో వంద రూపాయలతో సభ్యత్వ తీసుకుంటే రెండేళ్ల పాటు రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉండేదని, కానీ ఇప్పుడు అదే వంద రూపాయలతో రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కల్పించారని తెలియజేశారు. కుటుంబ పెద్దకు దురదృష్టవశాత్తూ ఏదైనా ప్రమాదం జరిగితే వారి పిల్లల చదువులు, ఉద్యోగాలు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తుందన్నారు. లక్ష రూపాయలు చెల్లిస్తే శాశ్వత సభ్యత్వం ఉంటుందన్నారు. దేశంలో ఏ

మిగతా 3లో

## రక్తదాన శిబిరంలో బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ పోలీస్ డిపార్ట్మెంట్ పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని పట్టణ రూరల్ అర్బన్ సిఐలు ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేట్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని రక్త దానం చేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ రక్త దానం చేయడం వల్ల ఎంతో మంది వ్యక్తుల ప్రాణాలు కాపాడడానికి దోహదం చేసిన వాళ్ళు అవుతారని ప్రతి పౌరుడు దేశం పట్ల,సమాజం పట్ల అంకిత భావంతో ఇటువంటి వాటిలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పురుగుల మందు దుకాణాలు తనిఖీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పురుగు మందుల దుకాణాలను అంతర్గత తనిఖీ బృందం అధికారి బాలాజీ నాయక్, సహాయ వ్యవసాయ సంచాల కులు, మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేయ డం జరిగింది. ఈ తనిఖీలో దుకాణల స్టాక్ రిజిస్టర్స్, బిల్ బుక్స్, ధరల పట్టికలను పరిశీలించి, అనుమతి ఉన్న కంపెనీ పురుగు మందులనే రైతులను విక్రయించాలని, తప్పనిసరిగా రైతులకు బిల్లులు ఇవ్వాలని, అనుమతి లేని పురుగు మందులను రైతులకు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారుల కు హెచ్చరించారు.

## రక్తదానంలో జర్నలిస్టులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరంలో ప్రకాశం జిల్లా, గిద్దలూరు ప్రెస్ క్లబ్ తరపున జగన్నాథ్ రెడ్డి, మోహన్ బాబు, ఆచారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు రూరల్ సిఐ రామకోటయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయటం నా సర్వీసులో చూడలేదన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొని రక్తదానం చేయటం అభినందనీయమని కొనియాడారు. రక్తదానం చేసిన జర్నలిస్టులను గిద్దలూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య, రాచర్ల, కొమరోలు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు పలువురు నాయకులు అభినందించారు.

## విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణపై వ్యాసరచన పోటీలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పెద్దారవీడు ఎస్సై పి.అనిల్ కుమార్ దేవరాజు గట్టు వద్ద గల కిట్స్ కాలేజ్ నందు విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణలో యువత పాత్ర నివారణ చర్యల గురించి వ్యాసరచన, వకృత్వం పోటీలు నిర్వహించారు. అంతేకాకుండా ఓపెన్ హౌస్‌లో భాగంగా కిట్స్ కాలేజ్ విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ స్టేషన్, పోలీసు విధులు గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది.

## అఖిల భారత పశు గణన పోస్టర్‌ను ఆవిష్కరించిన అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం మూగజీవాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటికి అవసరమైన పోషకాలను అందిస్తుందని రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివ ప్రసాద్ అన్నారు. శుక్రవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే 21 వ అఖిల భారత పశుగణన పోస్టర్‌ను అనగాని శివప్రసాద్ ఆవిష్కరిం చారు. రేపల్లె సహాయ సంచాలకులు డాక్టర్. నాంచారయ్య మాట్లాడుతూ ఈనెల 25 వ తేది నుండి ఫిబ్రవరి 28 వ తేది 2025 వరకు మీ ఇంటికి వచ్చి పశువుల సమగ్ర సేకరణ చేస్తారని ప్రతి ఒక్కరూ విధిగా సమాచారాన్ని అందించాలని కోరారు. తద్వారా పశుగణ పధకాల రూపకల్పన కు తోడ్పాటు అందించిన వారు అవుతారని తెలియచేసారు. పశుగణన పూర్తి అయ్యిన ప్రతి హౌస్ హోల్డ్ కి స్టికర్ అంటించటం జరుగుతుందనీ. ప్రతి రైతు పశు గణన చేయించుకోవాలని వచ్చిన సిబ్బంది కి సహకరించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో పశుసంవర్ధక శాఖ అధికారులు రేపల్లె మండల డాక్టర్ ఎ. ప్రవీణ్ కుమార్, గుత్తా వారిపాలెం డాక్టర్. రోషన్ బేగ్, రేపల్లె మున్సిపల్ కమీషనర్ సాంబశివరావు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలులో ప్రారంభమైన కళ్యాణి వైన్స్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలో ఐదు మద్యం షాపులకు ప్రభుత్వం నుండి అనుమతులు లభించాయి.ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన మండల కేంద్రమైన భట్టిప్రోలులో,భట్టిప్రోలు-వెల్లటూరు రహదారి ప్రక్కన ఐలవరం గ్రామస్తుడు అనగాని ఏడుకొండలు లైసెన్సుదారుడుగా అర్హత పొందిన 43వ మద్యం దుకాణాన్ని నూతనంగా ప్రారంభించారు. గతంలో ఇదే ప్రాంతంలో లక్కీ వైన్స్ పేరుతో మద్యం దుకాణం నడిపిన చోటనే ఈ నూతన మద్యం దుకాణాన్ని కళ్యాణి వైన్స్ పేరుతో ప్రారంభించడం జరిగింది.శాస్త్రోక్తంగా వేదపండితులు వంగర నాగేశ్వరరావు సిద్ధాంతి తో పూజలు జరిపించి షాపును ప్రారంభించి అమ్మకాలను నిర్వహించారు. నూతన మద్యం కొరకు,మందు ప్రియులు షాపుల వద్ద బారులు తీరారు.ప్రారంభం నుండి మందు ప్రియులు క్యూలో నిలబడి కొనుగోలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనగాని ఏడుకొండలు,యడ్ల జయశీలరావు,మాచర్ల నాగరాజు,డొక్కు శ్రీనివాసరావులు, వాకా ఆనంద శేషుబా బు,వంగర వీరయ్య,ఉక్కడాల ఆనంద్,కటకం కుమారస్వామి,తిరువీధుల లోకానంద్,కంభం సుదీర్, వామనపల్లి కోటేశ్వరరావు,గాత్రం భావన్నారా యణ, పంచాయతీ ఉపసర్పంచ్ బుర్లె రాంప్రసాద్, పంచా యతీ సభ్యులు అబ్దుల్లా, శ్యాంసుందర్,వెంకట రామయ్య,కె శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాదిలికొండ పల్లెలో 10వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు అవసరమైన మోడల్ టెక్స్ట్ పేపర్ బుక్స్‌ను పాదిలికొండ పల్లి గ్రామానికి చెందిన రెడ్డి చేరెడ్డి సిద్ధమ్మ తన భర్త చేరెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం తమ నిధులు ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.వరలక్ష్మమ్మ అధ్యక్షతన శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత సద్దమ్మ మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్స్‌ను సద్వినియోగ పరుచుకొని బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్ణయించుకొని లక్ష్య సాధనకు కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.వరలక్ష్మమ్మ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది డాక్టర్ మొర్రి పిచ్చయ్య, ధనార్జన్ రెడ్డి, బాలసుందరం తదితరులు పాల్గొని దాతను అభినందించగా, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎల్ఐసి పాలసీదారులకు ఏజెంట్ బాబురావు సేవలు అభినందనీయం



రేపల్లె, మేజర్‌న్యూస్: భారతీయ జీవిత బీమా సంస్థలో గత 25 సంవత్సరాలుగా ఏజెంట్ వృత్తిని చేపట్టి పాలసీదారులకు వాగోలు బాబురావు చేస్తున్న సేవలు అభినందనీయమని లియాఫీ ఆల్ ఇండియా జనరల్ భీమిశెట్టి మార్కండేయులు అన్నారు. స్థానిక వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ సర్వసభ్య సమావేశం లో వాగోలును ఘనంగా సన్మానించారు. అనంతరం భీమిశెట్టి మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి, ప్రజలను భీమా రంగంలో భాగస్వామ్యంలో గాను, పాలసీదారులుగాను వారి కుటుంబాలకు రక్షణ కల్పిస్తూ, భీమా చేసిన పాలసీదారుల కు మెచ్యూరిటీలు ఇప్పిస్తూ, ఎల్ఐసి పాలసీదారులు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఆయా కుటుంబాలకు డెత్ క్లెయిమ్ లను సత్వరమే సెటిల్మెంట్ చేసి పాలసీదారుల కుటుంబాలకు లక్షల రూపాయలు అందిస్తూ అండగా నిల బడిన వాగోలు బాబురావు సేవలు పాలసీదారుల కుటుంబా లకు వెలుగులు నింపుతున్నాయని అన్నారు. రేపల్లె ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇ లాంటి సేవలు కొనసాగిస్తూ ఇంకా మిగిలి ఉన్న కుటుంబా లను సందర్శించి ఎల్ఐసి లో భాగస్వామ్యులుగా చేసి పాల సీదారులుగాను, పొదుపు దారులుగాను, ఆయా కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేయాలని గొప్ప సంకల్పంతో మీ సేవలు కొనసాగించాలని ఆశీర్వదిం చారు. కార్యక్రమంలోయూనియన్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఎస్ రాంబాబు, ఏ రవీంద్రారెడ్డి, లియాఫీ ప్రెసిడెంట్ బసవరాజు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ బెజ్జం శ్రీనివాసరావుకు ఘన నివాళులు



రేపల్లె, మేజర్‌న్యూస్: పీడిత ప్రజల నాయకుడు కామ్రేడ్ బెజ్జం శ్రీనివాసరావు చేసిన సేవలు స్థిరస్థాయిగా నిలిచాయని ఏఐ కెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు. గనిరాజు అన్నారు. పట్టణంలోని ఉప్పూడి కాలువ కట్టపై కామ్రేడ్ శ్రీనివాసరావు ఆరో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా గన్ని రాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. కామ్రేడ్ శ్రీనివాసరావు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా జరిగిన భూ పోరాటాల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. దళితులపై మహిళలపై జరిగిన దాడుల కు వ్యతిరేకంగా ఉద్యమించాడని ఆయన అన్నారు. పీడిత ప్రజా నాయకుడిగా శ్రీనివాసరావు ఆశయాల సాధనకై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ పోతురాజు, నాయకులు సముద్రాలు గిరిజమ్మ, రాజేశ్వరరావు, చిన్నదుర్గ, దీపిక, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లపై దృష్టి సారించండి: కమీషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పరిధిలోని13,16,18 వ సచివాలయాలను మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసారు. ఇంటి పన్నులు,ఖాళీ స్థలం పన్నులు, నీటి చార్జీల వసూళ్ల విషయమై కార్యదర్శులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. సచివాలయ పరిధిలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. సచివాలయ పని వేళలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధుల్లో ఎటువంటి అలసత్వం వహించిన సహించేది లేదని అన్నారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ షేక్. ఇమామ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి



నగరం, మేజర్‌న్యూస్: మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో కలసి మండలాభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. శుక్రవారం నగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సంక్షేమ పథకాలను పార్టీల కతీతంగా రాబట్టుకొంటూ మండలాన్ని అభివృద్ధి పర్చుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి. శ్రీనివాస రావు, అందరు మండల స్థాయి అధికా రులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుపై ఎస్సై దాడులు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న ఓబినేనిపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఓ బెల్ట్ షాపుపై ఎస్ఐ రవీంద్రారెడ్డి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ వ్యక్తిని అదుపు లోకి తీసుకుని అతని వద్ద నుండి 35 క్వార్టర్ (180 ఎంఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

**మొదటి పేజీ తరువాయి** ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. ప్రజలు ఎదుర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించి వంద రోజుల్లోనే ప్రజాభిమానాన్ని చురగొన్నామన్నారు. ప్రజల ఆకాంక్షలు కనుగుణంగా ప్రభుత్వం పని చేస్తున్నామని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి కోసం పాటుపడుతామని తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గాన్ని పారిశ్రామిక ప్రాంతంగా మారుస్తామని చెప్పారు. పరిశ్రమలకు నియోజకవర్గ అనుకూలంగా ఉందని వ్యవసాయ రంగంతోపాటు పారిశ్రామిక రంగంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు. చినగంజాం మండలం, మోటుపల్లి సముద్ర మార్గ రవాణాకు అనుకూలమని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, మోటుపల్లి సముద్ర తీరాన్ని త్వరలో అధికారులు వచ్చి పరిశీలిస్తారని వెల్లడించారు. సముద్రం రవాణా ద్వారా మోటుపల్లి ప్రాంతం అన్ని రకాల





అభివృద్ధి చెందుతుందన్నారు. పెట్టుబడి తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం నిరంతరం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానన్నారు. ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండేందుకు ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను అమలు దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా ఆరు మండలాల తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పీఆర్, ఆర్అండ్బి, ఆర్‌డబ్ల్యూఎస్, ట్రాన్స్‌కో డీఈలు, ఏఈలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎనర్జీ ఎఫిషియన్సీపై సీఎం చంద్రబాబు సమీక్ష

**గాడిలోకి నిర్వీర్యమైన వీధిదీపాల నిర్వహణ**

**రూ.150కోట్లు విడుదలకు సీఎం అంగీకారం**

**55 వేల అంగన్వాడీ కేంద్రాల్లో ఎలక్ట్రిక్ ఇండక్షన్ స్టౌల వినియోగానికి నిర్ణయం**

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలపై ఆ సంస్థ ప్రతినిధులు, అధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్రంలోని వివిధ గ్రామ పంచాయితీల్లో వీధి దీపాల నిర్వహణకు రూ.100 కోట్లు, పట్టణ ప్రాంతాలకు రూ.50 కోట్లను విడుదల చేయాలని సీఎం ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ఇంధన వాడాకాన్ని తగ్గించేందుకు నూరు శాతం ఎల్ఈడి దీపాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు వీధి దీపాల నిర్వహణకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించలేదన్నారు. సాంకేతికతను వినియోగించి వీధి దీపాల నిర్వహణను మానిటరింగ్ చేసి విద్యుత్ ఆదాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఈడీ దీపాలు వినియోగించడం ద్వారా విద్యుత్ మిగులను 30 నుండి 60 శాతం వరకూ పెంచ వచ్చని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గత తెలుగు దేశం హయాంలో



చేపట్టిన బెస్ట్ పాలసీలను మళ్లీ అమల్లోకి తెచ్చి ఇంధన సామర్థ్యంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచాలన్నారు. రాష్ట్రంలోని 55 వేల అంగన్వాడీ కేంద్రాల్లో వంటగ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ ఇండక్షన్ స్టౌలను వినియోగించాలని, అందుకోసం ఎనర్జీ ఎఫిసియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. వీధి దీపాల నిర్వహణతో పాటు సమర్ధ విద్యుత్ వినియోగానికి సంబంధించి నివేదిక ఇచ్చేందుకు ఆర్థికశాఖ, ఇంధన శాఖతో పాటు ఈఈఎస్ఎల్ ప్రతినిధులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సిఇఓ విశాల్ కపూర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎనర్జీ ఎఫిషియెన్సీ అంశాలకు సంబంధించి వివిధ అంశాలను సియంకు వివరించారు.

**ఈఈఎస్ఎల్‌తో ప్రభుత్వం అవగాహనా ఒప్పందం**

రాష్ట్రంలో 1.5లక్షల గృహాలకు ఎనర్జీ ఎఫిషియెంట్ ఉపకరణాలతో విద్యుత్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇఇఎస్ఎల్ సంస్థతో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చు కుంది. ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (EESL) రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియెన్సీ పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (APSHCL), ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ ఎఫిషియన్సీ కార్పొరేషన్ లిమిటెడ్ తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇఇఎస్ఎల్, హౌసింగ్ కార్పొరేషన్‌తో సమన్వయంతో అదనం గా మరో 9 లక్షల ఇళ్లకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర మున్సిపల్‌శాఖమంత్రి పి.నారాయణ, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, ఆర్థికశాఖ కార్యదర్శి జానకి, సియం కార్యదర్శి ప్రద్యుమ్న, ఎండి జెన్కో చక్రధర్ బాబు, ఎపి ఎనర్జీ ఎఫిషి యెన్సీ సర్వీస్ లిమిటెడ్ సిఇఓ విశాల్ కపూర్, ఇతర ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## ప్లాన్‌ను పసికట్టిన పోలీసులు

**పొదిలిలో వ్యక్తిపై దాడి కేసును పక్కదారి పట్టించిన ముద్దాయిలు**

**అసలైన కిరాయి హంతకులను పట్టుకున్న పోలీసులు**

**మీడియాతో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ :వ్యక్తిని హతమార్చాలని చూశారు, ఒంటరిగా వెళుతున్న అతనిపై దాడి చేసి కిరాతకంగా చావుదెబ్బలు కొట్టారు. చనిపోయాడని భావించి అక్కడి నుండి వెళ్లిపోయారు, కాని అతను బతికిబట్టకట్టాడు. ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులకు చిక్కుతామని భావించిన ముద్దాయిలు కేసును పక్కదారి పట్టించేందుకు పన్నాగం పన్నారు. డబ్బు ఆశ చూపి అమాయకులను రంగంలోకి దించారు. దాడి కేసులో నేరం అంగీకరించేలా చేశారు. కాని పోలీసులు ముద్దాయిల ప్లాన్‌ను పసి కట్టారు. అమాయకులను విముక్తి కల్గించి అసల నేరస్తులను అరెస్టు చేశారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. పొదిలి టౌన్‌కు చెందిన పొల్లా రమేష్ (పరారీలో ఉన్నారు), దొండ్ల రామిరెడ్డి (24) పొదిలి మండలం, కొస్తలపల్లి గ్రామం, ఇట్టా భాస్కర్ రావు (40) చీమకుర్తి మండలం, బక్కిరెడ్డిపాలెం గ్రామం, ప్రస్తుతం హైదరాబాద్‌లోని గ్రేహౌండ్స్ క్వార్టర్స్‌లో నివసిస్తున్నారు. జగన్నాధం సిసింద్రీ (29) రావిపాడు గ్రామం, కంభం మండలం, దూదేకుల నాయబ్ రసూల్ (20) రావిపాడు గ్రామం, కంభం మండలం. మునగపాటి బాల శివ ప్రసాద్ (19) బాలికల ఉన్నత పాఠశాల దగ్గర, బేస్తవారిపేట మండల వాసిగా గుర్తించారు.

**నేరం జరిగిన తీరు**.....పెమ్మని ఓంకార్‌కి పొల్ల రమేష్ ఇద్దరూ కలిసి వారిరువురి భాగస్వామ్యంలో గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. ఆ సమయంలో వారి ఇద్దరి మధ్య మనస్పర్ధలు రావడంతో ఓంకార్, రమేష్‌ను వారి భాగస్వామి వ్యాపారం నుండి తప్పించగా ఎవరికీ వారు విడి విడిగా వ్యాపారం చేసుకుంటున్నారు. ఆ తరువాత రమేష్ దొండ్లేటి రామిరెడ్డితో కలిసి వ్యాపారం చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో గతంలో వారు కలిసి ఉన్న సమయంలో పొదిలి మండలం, పోతవరం గ్రామంలో రమేష్ కొంత మంది వద్ద అప్పులు చేయగా ఓంకార్ మధ్యవర్తిగా ఉండి డబ్బులు ఇప్పించారు. ఇరువురు విడిపోయిన తర్వాత పోతవరం గ్రామస్తులు రమేష్ మీద వారిచ్చిన డబ్బులు గురించి కోర్ట్‌లో కేసులు వేయగా, ఓంకార్ వారితో కోర్టులో కేసులు వేయించినట్లుగా భావించి అతని మీద ఎక్కువగా కక్ష పెంచుకున్నాడు. అదేకాక రమేష్, ఓంకార్ ఈ క్రమంలో రమేష్‌కు ఇట్లా భాస్కరరావు అను గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ పరిచయం అయ్యారు. భాస్కర్‌రావుకు డబ్బు ఆశ చూపడంతో అతని మేనల్లుడు అయిన కంభం మండలం, రావిపాడు గ్రామానికి చెందిన సిసింద్రీ ఏ శశికి విషయం మొత్తం చెప్పి అతని ద్వారా శశికి తెలిసిన మరో ఇద్దరు నాయబ్ రసూల్, బాల శివప్రసాదులను సమకూర్చుకుని, వారు నలుగురు కలిసి పలుమార్లు ఓంకార్‌ను చంపుటకు ప్రయత్నం చేసినప్పటికీ విఫలం అయ్యింది. ఆఖరిగా ఈనెల 5వ తేదీ రాత్రి 10.50 గంటలకు ఓంకార్ ఇంటికి వెళుతుండగా పై నలుగురు ముద్దాయిలు ఒక పథకం ప్రకారం ఇనుపరాట్లతో విచక్షణా రహితంగా ఓంకార్ తలమీద, ఒంటిమీద కొట్టగా అతను స్పృహతప్పి పడిపోయాడు.ఓంకార్ చనిపోయాడని అక్కడి నుండి వెళ్లిపోయారు. ఇందుకు గాను రమేష్, భాస్కరరావుకు రూ 8 లక్షలు నగదు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. ఈ కేసు నుండి తప్పించుకునేందుకు నేరానికి సంబంధం లేని వ్యక్తులకు డబ్బు ఆశ చూపి రంగంలోకి దించారు. కాని పోలీసులు వారి ప్లాన్‌కు కళ్లెం వేశారు. సమగ్ర దర్యాప్తు చేసి, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అమాయకులను బలిచేయకుండా అసలైన కిరాయి హంతకులను ఈనెల 25వ తేదీ ఆక్స్ఫర్డ్ స్కూల్, పొదిలి వద్ద అరెస్ట్ చేశారు. ఈ కేసులో ప్రధాన సూత్రదారి అయిన రమేష్ పరారీలో ఉన్నాడు. త్వరితగతిన అతని పట్టుకుంటామన్నారు.

# నీటి సంరక్షణ మనందరి బాధ్యత

**మొదటి పేజీ తరువాయి** ప్రణాళికను రూపొందించాయని కలెక్టర్ తెలిపారు. ఇదే విధంగా జిల్లా లోని అన్నీ గ్రామా పంచాయతీల్లో ఎంత నీరు అందుబాటులో వుంది, ఎంత నీటిని వినియోగించడం జరుగుచున్నది, ఇంకా ఎంత నీటి అవసరం వుంది తదితర విషయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విలేజ్ వాటర్ బడ్జెట్ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆ ప్రణాళికలో భాగంగా గ్రామస్తులను భాగస్వాములను చేసి భూగర్భ జలాలు పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ఎ విధమైన కట్టడాలు అవసరం తదితర విషయాలను గ్రామస్తుల నుండి సలహాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తప్పనిసరిగా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి విలేజ్ వాటర్ బడ్జెట్ ప్రణాళిక రూపకల్పన చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతల నిర్మాణాలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఫారంపాండ్ నిర్మాణాలు వంటి అనేక కార్యక్రమాలను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్నదన్నారు. జిల్లాలో 33 వేల ఇంకుడు గుంతల నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం జరిగిందని, మండలానికి వెయ్యి ఇంకుడు గుంతలు నిర్మించేలా లక్ష్యాన్ని నిర్దేశించడంతో పాటు ఒకేరోజున జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో నమూనా ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టి అ గ్రామా ప్రజలకు నీటి సంరక్షణ ఆవశ్యకత, ఇంకుడు గుంత ప్రయోజనాలను తెలియచేసేలా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, డిఆర్‌డిఎ, మెప్మా, ఏపిఎంఐపి పిడిలు వసుంధర, రవికుమార్, రమణ, మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వర రావు, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, ఈఓ పిఆర్ అండ్‌ఆర్‌డి, ఎపిఓలు, ఎపిఎమ్‌లు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు వెంకట బాబూరావు, నవీన్, సార్డ్స్ ప్రతినిధి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ అంకమ్మరావు**



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని బొడిచర్ల గ్రామానికి చెందిన గాయం సాంబశివారెడ్డి తండ్రి లేట్ పెద్దిరెడ్డి వయసు 36 సంవత్సరాలు, రెడ్డి కులము వ్యవసాయం అను అతనికి సుమారు ఒక సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదం జరిగినట్లు, సదరు రోడ్డు ప్రమాదం తర్వాత, సాంబశివరెడ్డి ఎలాంటి పని చేయలేక, ఇంట్లోనే ఉంటున్నట్లు, తన భార్య కూలి పనులకు వెళ్లి వచ్చిన డబ్బులతోటి సంసారం నడుపుతున్నట్లు, తన ఇద్దరు పిల్లలను చదివించుకున్నట్లు, సాంబశివరెడ్డి మందు కు అలవాటు పడి తన భార్యను చీటికిమాటికి డబ్బులు అడుగుతూ, తన భార్య డబ్బులు ఇవ్వకపోతే నానా బూతులు తిట్టి, అక్రమ సంబంధాలు అంట కడుతున్నట్లు, ఈ క్రమంలో ఈ నెల 24న సాయంత్రం సుమారు 4:30గంటల సమయంలో సాంబశివరెడ్డి తన భార్యను డబ్బులు అడిగినట్లు, తన భార్య అయిన వెంకట దీప్తి నా దగ్గర డబ్బులు లేవు అని చెప్పగా, సాంబశివారెడ్డి తనకు డబ్బులు ఇవ్వలేదని తన భార్య మీద అలిగి ఇంట్లోకి వెళ్లి తలుపులు కిటికీలు మూసుకొని, స్లాబ్ కు ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని చనిపోయినట్లు, ఫిర్యాది వెంకట దీప్తి ఇచ్చిన రిపోర్టు మేరకు మార్కాపురం రూరల్ పిఎస్ ఎస్ఐ పి.అంకమ్మ రావు కేసు నమోదు చేశారు.

## మీ కుటుంబానికి కొండంత అండ

**మొదటి పేజీ తరువాయి** పార్టీకిలేని విధంగా కార్యకర్తలకు, పార్టీని నమ్మిన వారికి అండగా ఉండే విధంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. పార్టీలో ఏవైనా పదవులు కావాలన్నా లేదా ఇతర అంశాల్లో ప్రాధాన్యత ఉండాలన్నా, సభ్యత్వ నమోదు తప్పనిసరి అని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోని సభ్యత్వ నమోదు చేపించాలని దామచర్ల క్యాడర్‌కి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నేతలు, తెలుగు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్తీక మాస పుణ్యస్నానాలకు
# సకల సౌకర్యాలు కల్పించాలి: ఎమ్మెల్యే

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కార్తీక మాసం పురస్కరించుకొని పుణ్యస్నానాలకు సూర్యలంక సముద్ర తీరానికి రాష్ట్ర నలుమూలల నుండి వచ్చు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల పురపాలక సంఘ కౌన్సిల్ హాల్ నందు శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాలతో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పి.గ్లోరియా అధ్యక్షతన కార్తీక మాసం సముద్ర స్నానములకు వచ్చే భక్తులకు కల్పించే ఏర్పాట్ల గురించి అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని శాఖలు సమన్వయ పరుచుకొని పవిత్ర స్నానము ఆచరించడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్ని శాఖల అధికారులను శాసనసభ్యులు ఆదేశించారు. త్రాగునీరు,తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, స్నానమాచరించిన తర్వాత షవర్ల ఏర్పాటు, అత్యవసర ప్రమాదాలను ఎదుర్కొనడానికి



ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్. ఎఫ్ దళాల ఏర్పాటు, దొంగతనాలు జరగకుండా పోలీసు నిత్య పహారా ఉండాలన్నారు. పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విశాలమైన స్థలమును గుర్తించాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ ప్రాణ నష్టం జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్తీకమాస సముద్ర స్నానముల కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశము నందు అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి టీడీపీ సభ్యత్వం నమోదు ప్రారంభం

చీరాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు ఈ నెల 26 నుండి ప్రారంభం కానుంది. తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో నాయకులతో కలిసి సభ్యత్వం వల్ల కలుగు ప్రయోజనాలు గురించి వివరిస్తున్న చీరాల శాసనసభ్యులు మ ద్దులూరి మాలకొం డయ్య, వంద రూపాయలు రుసుము చెల్లించి సభ్య త్వం తీసుకోవడం వలన ఐదు లక్షల రూపా యల ప్రమా ద బీమా, విద్యా వైద్య ఉపా ధి కోసం సాయి మన్ని ంచ నున్న తెలు గుదేశం పార్టీ. ఈ కార్యక్రమంలో తెలు గుదే శం పార్టీ సీనియర్ నాయ కులు నాసిక వీరభద్రయ్య, సజ్జ హేమలత, చీరాల




మండల పార్టీ అధ్యక్షులు గంజి పురుషోత్తం, బాపట్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు జనార్ధన్, తెలుగుదేశం పార్టీ క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్చార్జులు, తె లుగుదేశం, జనసేన, బిజెపి నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం అమరావతి టీడీపి కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వేదికలో విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని సంభందిత అధికారులను ఆదేశించారు.



## సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గొట్టిపాటి లక్ష్మి అందచేశారు. చవలం సీతా రామయ్య 2,00,000, పోకూరి నాగ పావని 35,538, భేతంశెట్టి శివ 30,786 మొత్తం 2,66,324 చెక్కులను గొట్టిపాటి లక్ష్మీ, నారపుశెట్టి పాపారావు చేతుల మీదుగా అందించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, నియో జకవర్గంలోని 5మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్స్, టిడిపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు అమరావతి గ్రౌండ్స్‌లో జరుగుతుందని పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన, ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరవుతారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల, టౌన్ అధ్యక్షులు, గ్రామ, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు, నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొనాలని తెలియజేశారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కొండపి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నేటి నుంచి ప్రారంభించబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొండపి నియోజకవర్గంలో విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం యువ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి కార్యకర్తలకు మరియు వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యంతో పాటు ఐదు లక్షల వరకు ప్రమాద బీమా కల్పించడం జరుగుతుందన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కష్టంలో, నష్టంలో పసుపు జెండా పట్టే కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ



సొంతమని సత్య పేర్కొన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తం గా ప్రమాద బీమా కింద 102 కోట్ల రూపాయలు, సహజ మరణం, ఇతర సమస్యలకు 18 కోట్లు, కార్యకర్తల పిల్లల చదువులు కోసం రెండు కోట్ల 35 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని దామచర్ల సత్య తెలిపారు. అక్టోబర్ 26 నుండి జరగబోవు సభ్యత్వ కార్యక్రమాన్ని నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో పెద్ద ఎత్తున చేపట్టి విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సత్య పిలుపునిచ్చారు.

# రక్తదానంతో మరొకరికి ప్రాణదానం: జడ్జి భరత్ చంద్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: రక్తదానం మరొకరికి ప్రాణదానమని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కె భరత్ చంద్ర అన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సీఐ షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కే.భరత్ చంద్ర ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు. విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది రక్తదాన శిఖరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జడ్జి భరత్ చంద్ర మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో రక్తం అందుబాటులో లేక ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని తెలిపారు .రక్తదాన కార్యక్రమం అనేది ఒక గొప్ప కార్యక్రమం అని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపద సమయంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని



ఆదుకోవాలని కోరారు. మెగా రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేసిన పోలీసు సిబ్బంది, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన విద్యార్థులు, యువకులను జడ్జి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎస్సైలు టి.శ్రీరామ్, మాధవరావు, కోటయ్య, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యాధికారులు మాతృ మరణాల నివారణకు కృషి చేయాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: మాతృ మరణాలను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. మాతృ మరణాలపై సంబంధిత వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం జరిగింది. బాపట్ల జిల్లాలో మాతృ మరణాలు అరికట్టడానికి అధికారులంతా సమన్వయంతో కృషి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. గత మూడు నెలలుగా ఏడు మాతృ మరణాలు నమోదు కావడంపై క్షుణ్ణంగా ఆరా తీశారు. మరణాలకు కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రక్తహీనత నివారణతోనే మాతృ మరణాలు పూర్తిస్థాయిలో అరికట్టవచ్చన్నారు. మహిళలు గర్భిణీలు కాగానే దస్త్రాలలో నమోదు చేయాలన్నారు. గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గర్భిణులకు రక్తహీనత ఉంటే ముందుగానే గుర్తించి మెరుగైన వైద్యం




అందించాలన్నారు. అలాంటి వారికి ప్రణాళికాబద్ధంగా ముందస్తుగానే పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. వైద్యం అందించడంలో లోపాలను సవరించుకోవాలని ఆయన చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డి సి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ శేషుబాబు, డాక్టర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఉదయం 10గంటలకు కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు జరుగునని మండల టిడిపి శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొనాలని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో జరుగు విస్తృత స్థాయి సమావేశం నందు టిడిపి అధిష్టానం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదుపై టిడిపి శ్రేణులకు అవగాహన కల్పించి అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తారని తెలిపారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ





ప్రజాప్రతినిధులు, నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, అనుబంధ కమిటీల కార్యవర్గ సభ్యులు, అన్ని విభాగాల ప్రతినిధులు, క్లస్టర్, బూత్, యూనిట్ ఇంఛార్జిలు, శ్రేణులు ప్రతిఒక్కరు పాల్గొనాలని బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు తెలిపారు.

# బాణాసంచా దుకాణాలకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి: ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: దీపావళి బాణసంచా తయారీ కేంద్రాలు, నిల్వ చేసే గోడౌన్స్, విక్రయించే దుకాణాలకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి ఉండాలని, ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటించని వారిపై చట్టప రమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. రాబోయే దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తీసుకోవ లసిన ముందస్తు చర్యల గురించి శుక్రవారం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారు లకు దిశానిర్దేశం చేశారు. విక్రయదా రులు, గోడౌన్స్, తయారీ కేంద్రాల



యజమానులు పాటించవలసిన నిబం ధనల గురించి వివరించారు. గతంలో వివిధ ప్రదేశాల లో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల శ్రేయస్సును ఉద్దేశించి బాణాసంచా తయారీ కేంద్రా లకు, నిల్వ చేసే గోడౌన్లకు, విక్రయించే దుకాణాలకు పలు నియమ నిబంధనలు సూచించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

1. బాణాసంచా నిల్వచేసే గూడెం నిర్వాహకులు, తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందాలి.
2. నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలి.
3. అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలి.
4. ఆ ప్రదేశాలలో ప్రమాదం జరగడానికి అవకాశం వుండే సిగరెట్లు తాగడం వంటి చర్యలు చెయ్యరాదు.
5. మండే స్వభావం వున్న పెట్రోల్, అగ్గి పెట్టెలు ఇతర వస్తువులు అనుమతించరాదన్నారు.
6. విధులు నిర్వహించే సిబ్బందికి అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన ఉండాలి.
7. బాణాసంచా విక్రయ దుకాణాలు అధికారులు సూచించిన ప్రదేశాలలోనే ఏర్పాటు చేసుకోవాలి.
8. జనావాసాలకు, విద్యాసంస్థలకు, వైద్యశాలలకు దూరంగా బాణాసంచా విక్రయాలు జరగాలి.
9. బాణాసంచా విక్రయ దుకాణాల మధ్య నిర్దిష్ట దూరం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలి.
10. ప్రతీ దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలి.






# విద్యార్థి దశ నుండే పోలీసుల విధులు, బాధ్యతను తెలుసుకోవాలి

'పోలీసు ఆయుధాల ప్రదర్శన'ను ప్రారంభించిన ఎస్పీ

అబ్బురపరిచిన పోలీస్ జాగిలాల విన్యాసాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, బాధ్యతలు తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. పోలీసుఅమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే స్మారకోత్సవాలలో భాగంగా శుక్రవారం పోలీసు ఆయుధాల ప్రదర్శన ఒంగోలులోని పోలీస్ కళ్యాణ మండపంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు విధి నిర్వహణలో వాడే పోలీస్‌లు ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, పరికరాలు సాంకేతిక సాధనలను గురించి ఎస్పీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకోవడం తో పాటు సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చేందుకు స్మారకోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, బాధ్యతలు, శాంతిభద్ర నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రశాంత వాతావరణమునకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.

**అబ్బురపరిచిన పోలీస్ జాగిలాలు విన్యాసాలు...**

విన్యాసాలులో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీకి చీటా, మ్యాగీ, జాకీ జాగిలాలు గౌరవ వందనం చేశాయి. ఒబిడియన్స్ వ్యాయామం తదుపరి మ్యాగీ జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్సులను గుర్తించాయి. ఆ తర్వాత జాకీ జాగిలం తన కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా దాటకుంటూ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపయోగపడే హార్డిల్స్ జంపు విన్యాసాలను మరియు సేంట్ డిస్క్రిప్షన్ గుర్తించాయి. ఈ జాగిలాలు పేలుడు పదార్థాలు మరియు హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం కోసం జాగిలాలు విధులు నిర్వహిస్తాయి. ఈ జాగిలాలు చేసిన విన్యాసాలు విద్యార్థులను ఎంతగానే అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సీఐ ఎన్ శ్రీకాంత్ బాబు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామరెడ్డి, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పారదర్శకంగా ఉచిత ఇసుకను సరఫరా చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి ముకేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉచిత ఇసుక విధానం అమలుపై శుక్రవారం రాత్రి అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి ముకేష్ కుమార్ మీన, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి ముకేష్ కుమార్ మీన మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా ఉచిత ఇసుకను సరఫరా చేయడమే ప్రభుత్వం లక్ష్యమని, ఉచిత ఇసుక సరఫరా విధానంపై ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రజలకు పారదర్శకంగా ఉచిత ఇసుక సరఫరా జరిగేలా జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పిలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ వర్చువల్ సమావేశంలో ఒంగోలు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, మైన్స్ డిడి రాజశేఖర్, డిపిఒ వెంకట నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శుక్రవారం జిల్లాలోని సింగరాయకొండ ప్రభుత్వ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి నెట్ బాల్ మరియు త్రోబాల్ పోటీల్లో సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా నెట్ బాల్ పోటీలో విష్ణు, హరి అదేవిధంగా త్రోబాల్ పోటీలో గౌతమ్, దీపక్ అను విద్యార్థులు రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు. ప్రతిభ కనబరచి పాఠశాలకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు ఖాదరున్నిసాబేగం, పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.



# 'జడ' సేవలకు ప్రజలు ప్రశంసలు

100వ రోజుకు చేరుకున్న 'డొక్కా సీతమ్మ' నిత్య అన్నదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ సూచనతో ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాలనాగేంద్ర యాదవ్ ఒంగోలులో చేపట్టిన డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతోంది. శుక్రవారంతో అన్నదానం 100 రోజుకు చేరుకుంది. ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, గోలి తిరుపతిరావులు హాజరైయ్యారు. స్వహస్తాలతో పేదలకు అన్నం వడించారు. ఈ సందర్భంగా గొర్రెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ జడా బాలనాగేంద్ర యాదవ్ గత 100 రోజులుగా డొక్క సీతమ్మ పేరుతో పేదలకు అన్నదానం చేయడం ఎంతో ఆదర్శనీయం అన్నారు. ఆయన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి పార్టీలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కార్పొరేటర్ మలగా రమేష్ మాట్లాడుతూ అధినేత సూచనతో ఎన్ని అవంతరాలు ఎదురైనా ఒంగోలులో నిర్విరామంగా పేదలకు అన్నదానం చేయడం గొప్ప విషయం అన్నారు. జడా మాట్లాడుతూ డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించిన ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, కనిగిరి శాసన సభ్యులు ఉక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదగా ప్రారంభం అయ్యిందని గుర్తు చేసుకున్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు నిర్విరామంగా కొనసాగుతోందని తెలిపారు. ఇటీవల జనసేనలోకి చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సహాయ సహకారాలతో నిరంతరంగా ప్రతీ రోజు అన్నదానం చేస్తున్నట్లు తెలియజేశారు. మొదటి రోజు నుండి అన్నదానికి సహకరించిన నా మిత్రులకు, పుట్టిన రోజు, పెళ్లిరోజు, పెద్దల కార్యక్రమాలు చేసుకొని విరాళాలు ఇచ్చిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్శ కోటయ్య, కోటా సుధాకర్‌బాబు, కరేటి కిరణ్ బాబు, కొవ్వూరి నంద కిషోర్, నున్నా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కటకానిపల్లెలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన తెలుగుదేశం గ్రామ నాయకులు రావెళ్ల సత్యనారాయణ, తెలుగుదేశం నాయకులు ఎస్.కె. మంజూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు రావెల సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళల్లో అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అతి తక్కువ సమయంలో గ్రామాల్లో పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్లుకు కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: వివిధ ప్రభుత్వ శాఖలకు కేటాయించిన భూములు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పలు అవసరాల కోసం గతంలో వివిధ శాఖలకు కేటాయించిన భూముల స్థితిగతులపై ఈ సందర్భంగా ఆయన సమీక్షించారు. కాగా, ఎలాంటి ఆక్రమణలు జరగలేదని ఆయా శాఖల అధికారులు జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వం కేటాయించిన అవసరాలకే వాటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ కేటాయించిన భూములు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని, ఇతర అవసరాలకు భూములు కావాలంటే తెలియజేయాలని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ సమీక్షా సమావేశం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, కనిగిరి ఆర్.డి.ఓ. కేశవర్ధనరెడ్డి, ఒంగోలు ఆర్.డి.ఓ. లక్ష్మీ ప్రసన్న, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పార్కుల ఆధునీకరణకు ఆదేశాలు ఇచ్చిన మున్సిపల్ కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పరిధిలోని నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్ వద్ద గల రైతు బజార్ ను మునిసిపల్ కమిషనర్ జి.రఘు నాథ రెడ్డి పరిశీలించారు. పట్టణంలోని దిగువ ప్రాంతాలకు త్రాగునీటి సరఫరా చేసే ట్రాక్టర్ల ట్రిప్పుల షీట్ ను ఆయన తనిఖీ చేశారు. 23వ వార్డు వివేకానంద కాలనీ లో గల మునిసిపల్ పార్కును ఆయన కాలనీ సొసైటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. కాలనీ సొసైటీ సభ్యులతో పార్కు అభివృద్ధికి సంబంధించిన అంశాల గురించి కమిషనర్ మాట్లాడారు. కొంత కాలంగా ఉపయోగించకుండా నిరుపయోగంగా వున్న చిన్న పిల్లలు ఆట పరికరాలను వెంటనే ఉపయోగంలోనికి తీసుకొని రావాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ముని సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్ కరుణా,మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా జట్టుకు ఎంపికైన లిఖిత



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌కు సంబంధించి అండర్ 14 బాల బాలికల కబడ్డీ జిల్లా జట్టుకు ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికల కబడ్డీ జట్టులో భట్టిప్రోలు మండలం పెసర్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని పులి వర్తి లిఖిత ఎంపిక కాబడిందని పాఠశాల ప్రధానోపా ధ్యా యులు షేక్ మహబూబ్ బాషా శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కబడ్డీకి బాలబాలికల కు పోటీలు నిర్వహించారన్నారు.ఈ పోటీలలో ఎంపిక కాబడిన పులివర్తి లిఖిత నవంబర్ 9,10,11 తేదీలలో పిట్టలవాని పాలెంలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా జట్టుకు ప్రాతినిత్యం వహిస్తున్న దని పాఠశాల ప్రధా నోపా ధ్యాయులు తెలిపారు. పాఠ శాలలో జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి వెంకట ప్రసాద్‌ను, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన లిఖితను పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## కొంపల్లి రాజేంద్రను అభినందించిన పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చట్టమడుగు ఎస్సీ కాలనీకి టిడిపి నాయకులు కొంపల్లి రాజేంద్ర రెండు సిమెంట్ బల్లాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడంతో తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆయనను అభినంది ంచారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో గ్రామస్తులతో కలిసి కాలనీలో రెండు బల్లాలు ఏర్పాటు చేసేందుకు నగదును పువ్వాడి వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాదిరెడ్డిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కల్లూరి తిరుపతయ్య, బద్దిపూడి మా ర్కు, కొంపల్లి రాజేంద్ర, గుర్రం సుబ్బారావు పాల్గొన్నారు.

## 100 బీజేపీ సభ్యత్వాలు పూర్తి చేసిన కార్యకర్తలకు సన్మానం



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 100 సభ్యత్వాలు పూర్తిచేసిన కార్యకర్తలకు నాయకులు అందరికీ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పివి కృష్ణారావు చిరు సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మధ్యల లక్ష్మి, దేవిశెట్టి చంద్రశేఖర్, ఎం.చిన్నయ్య, కామేశ్వరరావు తదితరులు సూచనలు చేశారు.

# ఈ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు సలహా కేంద్రం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవాని పాలెంలో వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు-కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు సలహా కేంద్రాన్ని మండల నాయకులు ప్రారంభించినారు. ఈ సందర్భంగా మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానెట్ సొపాటి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి అన్ని రంగాలలో యువతకు ప్రాధాన్యత కల్పించాలని ఉద్దేశంతో సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలుపుతూ, అదే క్రమంలో ఓటు నమోదు, సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటు మన హక్కు! ఓటు వేయడం మన బాధ్యత! రానున్న ఉమ్మడి గుంటూరు - కృష్ణా జిల్లాల పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలలో 2021 నవంబర్ ఒకటో తేదీ కి ముందుగా డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు అందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని, అందుకు సంబంధించిన ఫారం -18 ఈ సలహా కేంద్రం వద్ద అందుబాటులో ఉంచినాము. ఈ ఫారం ని పూర్తి చేసి జతపరచవలసిన డాక్యుమెంట్స్ ను జతపరిచి ఇక్కడే సమర్పించవచ్చును. ఈ అవకాశాన్ని పట్టబద్ధులందరూ ఉపయోగించుకొని తమ ఓటును నమోదు చేసుకోవాల్సిం దిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు వెంకటపతి రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, మండల పార్టీ కార్యాలయ సిబ్బంది యన్. గోపి, పట్టభద్రులు పాల్గొన్నారు.

# భూ సమస్యలపై గ్రామసభ




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఫతేపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తహసిల్దార్ యు.విజయభాస్కర్ ఆధ్వర్యంలో రీ సర్వే జరిగిన గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కొరకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ గతంలో 780 ఎకరాలకు రిసర్వే నిర్వహించారని, ఈ గ్రామ సభలో విస్తీర్ణ తేడాలకు సంబంధించి 4 అర్జీలు, ముటేషన్కు సంబంధించి రెండు అర్జీలు, వచ్చాయి అని, విస్తీర్ణం తేడా విషయంలో పట్టాదార్ పాస్ పుస్తకంలో గల విస్తీర్ణం భూమి మీద గల విస్తీర్ణంలు తేడాలు ఉన్నట్లయితే ఇరువురికి నోటీసులు జారీ చేసి రికార్డులు పరిశీలించి ఎవరు భూమి వారికి ఆన్లైన్లో ఎక్కించడం జరుగుతుందని, అలాగే మండలంలోని రీ సర్వే జరిగిన గ్రామాలలో ఈ గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని ఏవైనా భూ సమస్యలు ఉంటే ఈ గ్రామ సభలో తమ అర్జీలు సమర్పించాలని వాటిని పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీవాణి, విలేజ్ సర్వేయర్ భవాని, వీఆర్వో బీ.మల్లికార్జున, సర్వేయర్లు మస్తాన్, రవీంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జార్జి కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థుల ఆగమన వేడుకలు




మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్, డిప్లొమా, ఐటిఐ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాజీ మంత్రి, కళాశాల టెక్నికల్ అడ్వైజర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేసారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో కల్పించిన వసతులన్ని వినియోగించుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, రానున్న రోజులలో కళాశాలలోనే సెంటర్ ఫర్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ స్థాపించ నున్నమని తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చదువు అంటే కేవలం పుస్తకాలు మాత్రమే కాదని, గౌరవ మర్యాదలు నేర్చుకోవటం, సమాజం పట్ల బాధ్యతను అలవరచుకోవటం, కష్టపడే నైజాన్ని పెంపొందించుకోవడం అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.రాజబాబు, డీన్ అకడమిక్ డా.ఎం.మస్థానయ్య, వివిధ విభాగాతిపతులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు కనుపరచిన నృత్యాలు కార్యక్రమాన్ని అలరించాయి.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో గిద్దలూరు అర్బన్, రూరల్ సీఐలు సురేష్, రామ కోటయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్ రావు, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య గార్లు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో రాచర్ల ఎస్సై, ఎఎస్సై షేక్ జిలాని తన కుమారుడు జావేద్‌తో కలిసి రక్తదానం చేశారు. తనతో పాటు తన కుమారునితో రక్తదానం చేయించి సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని, రక్తదానం చేయడం వలన రక్తం అత్యవసరం అయిన వారికి ఉపయోగపడుతుందని తద్వారా వారి ప్రాణాలు కాపాడే గొప్ప అవకాశం ఉంటుందని రక్తదానం చేసిన వారందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కార్యకర్తలు సమయ పాలన పాటించి కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలని ఐసిడిఎస్ గురవాజిపేట సెక్టార్ పర్యవేక్షకురాలు ఎమ్‌విఎస్ పార్వతి అన్నారు. మండలంలోని లింగారెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో గురువాజిపేట సెక్టార్ సమావేశం ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్ పార్వతి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ స్కూల్ టైం టేబుల్ గూర్చి కార్యకర్తలకు వివరించారు. సీజనల్ వ్యాధుల పట్ల కార్యకర్తలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం తోపాటు మెనూ ప్రకారం భోజనం రుచిగా ఉండాలని, భోజనం తినేటప్పుడు పిల్లలు ముందుగా చేతు లు శుభ్రంగా కడుక్కునేటట్లు చూడాలని అన్నారు.గ్రోత్ మానిటరింగ్ గురించి, సరుకులు వచ్చిన వెంటనే బాల సంజీవని యాప్ లో నమోదు చేయాలన్నారు.రికార్డులు పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సెక్టార్ లీడర్లు రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్గధామం అభివృద్ధికి దాతలు సహకరించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్వర్గధామం (హిందూ స్మశాన వాటిక) అభివృద్ధికి దాతలు సహాయ సహకారాలు అందించాల ని కమిటీ అధ్యక్షులు దేవకీ సుబ్రహ్మణ్యం కోరారు. గత కొద్ది కాలం నుండి పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల ఏర్పాటు కొరకు దాతల సహాయంతో వైకుంఠ రథం, పిండ ప్రధాన మందిరం, దహన వాటిక, అస్తికలు భద్రపరచు లాకర్లు, గాజు పూస గది, శివుని విగ్రహం, ప్రధాన ద్వారం, సొంత ఇల్లు లేని వారికి ప్రత్యేకమైన రూము, ఆరామ క్షేత్రము, చెట్లు నాటే కార్యక్రమం, వాచ్ మెన్ రూము, మొదలగు పనులన్నీ 75% పూర్తి చేయడం జరిగిందన్నారు.

## భూసమస్యల పరిష్కారానికి భూముల రీ సర్వే




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులకు సంభందించి భూసమస్యలు రీ సర్వేతో పరిష్కారం అవుతున్నట్లు మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని డిజిపేట పంచాయతీ బోడావులదిన్నె రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బోడావులదిన్నె రెవెన్యూ పరిధిలో ఇటీవల రీసర్వే వివరాలను గ్రామసభలో వివరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూముల రీసర్వేతో భూముల విస్తీర్ణం హద్దులు ఏర్పరచి రికార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాధరెడ్డి, సచివాలయంల సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మ్యాట్ బాల్ టోర్నమెంట్‌కి ఎన్నికైన పెరీరాస్ విద్యార్థులు



చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు చీరాల పెరీరాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రసన్న మాట్లాడుతూ మ్యాట్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌కి మా స్కూల్ విద్యార్థులు ఎన్నికవటం చాలా అభినందనీయం అని అన్నారు. ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో కడప పోలీస్ గ్రౌండ్‌లోని స్టేట్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ లో పెరీరా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మంచి ప్రదర్శన ఇవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ టోర్నమెంట్‌కు ఎన్నికైన పెరీరా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు తేళ్ళ పృథ్వీ రాజ్, దుడ్డు బంగారి బాబు, పేర్లి సంతోష్, గంట అఖిల్ సన్నీ, జాన్సన్ లను స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పిఈటీ శాంతి వరప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, సీనియర్ స్టాఫ్ అరుణకుమారి పాల్గొన్నారు.

# జీవనది గుండ్లకమ్మనది పూర్తి సర్వేకు శ్రీకారం



అద్దంకి, మేజర్‌న్యూస్: కోర్టు ఆదేశాల మేరకు అద్దంకి మండల రెవెన్యూ పరిధిలో జీవనది గుండ్లకమ్మ పూర్తి విస్తీర్ణంకు హద్దులు ఏర్పాటు చేసేందుకు మండల సర్వేయర్ ఎన్ శ్రీలక్ష్మి మరియు గ్రామ సచివాలయ సర్వేయర్స్ స్వీకారం పలికారు. తహసిల్దార్ శ్రీ చరణ్ ఆదేశాల మేరకు సర్వే ప్రారంభించామని సర్వేయర్ శ్రీ లక్ష్మీ తెలిపారు. బ్రిడ్జినకు ఉత్తర వైపున నరసింహపురం (డి పాపులేషన్ విలేజ్) పరిధిలో 20 పాయింట్లు గుర్తించి ఎరుపు, తెలుపు జండా కర్రలను ఏర్పాటు చేయడమైనదన్నారు. గుండ్లకమ్మకు తూర్పు వైపున ఏడు భాగాలుగా కొలతలు ఉన్నవని, నదికి ఇరువైపులా పూర్తి విస్తీర్ణ కొలతలతో హద్దులు ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ జీవనది గుండ్లకమ్మలో జంగిల్ క్లియరెన్స్ చేయమని, చెత్తాచెదారం విషపదార్థాలలో గుండ్లకమ్మలో డంపు చేయటం నియంత్రించమని, ప్రజారోగ్యానికి హాని కలిగించే విధంగా అదుపులేని ఆక్రమణలు అడ్డుకోవాలని నదికి ఇరువైపులా సర్వే జరిపి హద్దులు ఏర్పాటు చేయమని... సుమారు 15 సంవత్సరాల పైబడి ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో పోరాటం జరుగుతుందన్నారు. ఆనాటి నుంచి చేస్తున్న పోరాట ఫలితమే ఈరోజు గుండ్లకమ్మనది సర్వే ప్రారంభం అని త్రిమూర్తులు అన్నారు. రూపు రేఖలు కోల్పోతున్న జీవనది గుండ్లకమ్మను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని, బాధ్యత గలపౌరులు, మేధావులు ఇందులో భాగస్వాములు కావాలని త్రిమూర్తులు పిలుపునిచ్చారు. ఈ గుండ్లకమ్మ సర్వేకు సహకారం అందిస్తామని అక్కడ కువిచ్చేసిన బుద్ధిష్టి సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు బాబురావు, డాక్టర్ కావూరి రఘు చంద్ ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో దాస భారతీయ జానపద కళాక్షేత్రం అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వరరావు, తంగరాల వెంకటేశ్వర్లు, తిమ్మాయపాలెం కలవకూరు చిన్నకొత్తపల్లి సచివాలయ సర్వేయర్స్ సంధ్య, పవన్ కళ్యాణ్, అంకమ్మ నాయుడు , వీఆర్ఏ యోగి,నాగేశ్వరావు శ్రీను తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో 4నెలల పాటు పశుగణన

**పశువులు, పెంపుడు జంతువులు సమాచారం అందించాలి.**

**గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ ఎం మోహనరావు.**



అద్దంకి మేజర్ న్యూస్: రాష్ట్రంలో నాలుగు నెలల పాటు ఇంటింటి పశుగణన జరుగుతుందని అద్దంకి పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎం మోహనరావు అన్నారు. స్థానిక పశు వైద్యశాల వద్ద 21వ అఖిల భారత పశుగణనకు సంబంధించిన గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ అద్దంకి పట్టణంలో 11వేలు, అద్దంకి, కొరిశపాడు మండలాల్లోని గ్రామాల్లో 81 వేల పశువులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. శుక్రవారం నుంచి 2025 ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఈ గణన కొనసాగుతుందన్నారు. 14మంది ఎన్యు మరేటర్లను, ముగ్గురు సూపర్వైజర్లను నియమించామని, ఇంటింటికీతిరిగి సూక్ష్మపరిశీలన చేసిన సంక్షిప్త సమాచారాన్ని పశుసంవర్ధకశాఖ కార్యాలయానికి అందించాల్సి ఉందన్నారు. పశువులు, జంతువులు, పక్షుల, కుక్కలు వంటి అన్ని రకాల పెంపుడు జంతువుల వివరాలను వాటి యజమానులు తమ సిబ్బందికి అందించాలన్నారు. అపోహలకు తావు లేకుండా సమగ్ర సమాచారం సేకరణ ద్వారా వాటికి అందించాల్సిన రాయితీలు, వైద్యసహాయం సమగ్రంగా అందుతుందన్నారు.

## చేతుల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల నియంత్రణ



అద్దంకి మేజర్‌న్యూస్: ఇంటి పరిసరాలు, చేతుల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల నియంత్రణ సాధ్యపడుతుందని డాక్టర్ శ్రీహర్ష అన్నారు. మండలంలోని మోదేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల మోదేపల్లి సచివాలయం నందు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రస్తుతం అధిక వర్షాల కారణంగా డయేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలందరూ కాచి చల్లార్చిన నీరు, వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే వినియోగించాలని పరిసరాల పరిశుభ్రతతో పాటు చేతులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు వంటి వ్యాధులు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ అనిల్, ఎం పి హెచ్ ఈ ఓ నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు, ఆషా లు ఉన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ, ఉమ్మడి ప్రకాశం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర నేత్రాలయం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరం శుక్రవారం జరిగింది. ఈ శిబిరంలో ఆప్తమాలాజిస్ట్ ఉమాదేవి, శంకర నేత్రాలయ ప్రతినిధి సైదులు, సిబ్బంది పాల్గొని, శిబిరమునకు వచ్చిన కంటి సమస్యలున్న 40మందిని పరీక్షించారు. అనంతరం శుక్లము ఆపరేషన్ అవసరమైన 20 మందిని పెదకాకాని శంకర నేత్రాలయమునకు ప్రత్యేక వాహనంలో తరలించారు. గత నెలలో శుక్లము ఆపరేషన్ చేయించుకున్న వారికి కొత్త కళ్లజోళ్ళు అందచేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సహాయ కార్యదర్శి అళహరి హరిప్రసాద్, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సహాయ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ,సందిరెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, కాకర్ల వెంకటేశ్వర్లు, చామర్తి గురుశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఆన్లైన్ విక్రయాలను ప్రోత్సహించండి

**మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్**




చీమకుర్తి, మేజరన్యూస్: మహిళలు స్వశక్తితో తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను ఓఎన్‌డిసి ద్వారా ఆన్లైన్‌లో కొనుగోలు చేయడం ద్వారా మహిళలు వ్యాపార అభివృద్ధికి చొరవ చూపాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవి కుమార్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రెండో రోజు మెప్మాబజార్‌ను సందర్శించిన అనంతరం పట్టణంలో ఈ ఓఎన్‌డిసి ద్వారా ఇటీవల ఆన్లైన్‌లో బుక్‌చేసిన ప్రాడుక్ట్ లను వారికి అందచేసారు. గతంలో అమెజాన్, ఫ్లిప్‌కార్డ్ వంటి సంస్థల ద్వారా మాత్రమే ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసేవారన్నారు. ఇదే కోవలో ఓఎన్‌డిసి వంటి సంస్థ ద్వారా అన్ని రకాల ఆన్లైన్ సంస్థలను ఒకే ప్లాట్ ఫాం మీదకు తీసుకు రావడం జరిగిందన్నారు. దీని ద్వారా మన ప్రాంతంలో ని మహిళలు వారు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్లైన్ లో అమ్మకాలు సాగించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కె రఘు, టెక్నికల్ ఎక్స్పర్ట్ ఎన్ జయకుమార్, డి సంతోష్, జగదీష్, రాజేశ్వరి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గ్రామ సభల నిర్వహణ



అద్దంకి మేజర్‌న్యూస్: గ్రామాలలో నెలకొన్న రెవిన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామసభల నిర్వహణ జరుగుతుందని తహసిల్దార్ శ్రీ చరణ్ అన్నారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో రెవెన్యూ సభ శుక్రవారం నిర్వహించారు.రీసర్వే ద్వారా వచ్చిన భూసమస్యలను గ్రామసభల్లో పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రణాళికాబద్ధంగా అన్ని రెవిన్యూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. వివిధ రకాల రెవెన్యూ సమస్యలకు సంబంధించి 50అర్జీలు వచ్చినట్లు తహసిల్దార్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్, ఆర్ ఐ శంకర్, సర్వేయర్ శ్రీలక్ష్మి, వీఆర్వో విజయ్ కుమార్, తెదేపా నాయకులు, సిబ్బంది తదితరులున్నారు.

## టిడిపి సభత్వ నమోదు కార్యక్రమంను విజయవంతం చేయండి

**జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రసూల్ మహమ్మద్**



పొదిలి, మేజర్‌న్యూస్: ఈ నెల 27నుంచి తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వ నమోదు మరియు రెన్యూవల్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ లోని 7 నియోజకవర్గాలో ముస్లిం సోదరులు మీ ప్రాంతాలలో అధికాశాతం టీడీపీ సానుభూతి పరులచే సభత్వం చేపించాలని రసూల్ కోరారు. 100రూపాయలు పెట్టి సభ్యులుగా చేరితే తెలుగుదేశం పార్టీ వారికీ కుటుంబ సభ్యుడికి ఏ ఆపద వచ్చిన వారికీ అండగా ఉంటుంది అని అన్నారు.పార్టీ సభ్యులు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబనికి 5లక్షల రూపాయలు చెల్లిస్తుంది.అంతే కాక సాధారణంగా మరణించిన సభ్యుల మట్టి ఖర్చులకు రూ.10వేలు వారి కుటుంబానికి ఇస్తుది.అంతే కాక విద్య, వైద్య,ఉపాధి కొరకు సహాయం చేస్తుంది. కావున రాష్ట్రములో ఒంగోలు పార్లమెంట్‌లో అధిక సభ్యులను చేర్చి మొదటి స్థానంలో ఉండే విధంగా ప్రయత్నం చేసి మన సత్తాను చూపాలని కోరారు.

## రౌడీ షీటర్లు ప్రవర్తనలో మార్పు రావాలి:ఎస్ఐ



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ప్రవర్తనలో మార్పు రావాలని, సత్ప ప్రవర్తనతో ఉండాలని రౌడీ షీటర్లను ఎస్సై రాజకుమార్ హెచ్చరించారు. మండలంలో రౌడీ షీటర్లుగా నమోదైన 27 మందికి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అన్నారు. గ్రామాలలో మీ ప్రమేయంతో అలజడలు జరిగిన చర్యలు లు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండల మేజిస్ట్రేట్ అయిన తహసిల్దార్ సురేష్ ఎదుట హాజరపరిచి లక్ష రూపాయల పూసికత్తుతో చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## శ్రీ సత్య సాయి బాబా సేవ సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



అద్దంకి మేజర్‌న్యూస్: శ్రీ సత్య సాయి బాబా సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో కళాశాలల నందు వ్యాసరచన పోటీలను గురువారం నిర్వహించారు. మండలంలోని కాకాని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, కేఆర్ కే డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రతి స్కూలుకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సత్యసాయి సేవా సమితి కార్య నిర్వాహకులు నిర్వహించారు.

## నిర్మమహేశ్వర ఆలయ నూతన ఈవోగా బి.లీలాకృష్ణ



పొదిలి మేజర్‌న్యూస్: పొదిలి శ్రీ పార్వతిదేవి సమేత నిర్మమహేశ్వర స్వామి ఆలయ నూతన ఈవోగా బి.లీలా కృష్ణ శుక్రవారం బాధ్యత స్వీకరించారు. ఇప్పటి వరకు ఈవోగా పనిచేసిన శ్రీనివాసరావు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పృదలగిరి లక్ష్మీ నరసింహస్వామి, వేణుగోపాల స్వామి, పొదిలమ్మ, పోలేరమ్మ, మహాలక్ష్మమ్మ దేవస్థానాలను అభివృద్ధి చేస్తానని అన్నారు.రాబోయే కార్తీకమాసం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపడతనని,దేవస్థానానికి వచ్చే భక్తులకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తాం పేర్కొన్నారు.



ఎవరో సామాన్యుడు అనుకుంటున్నారా.. కాదండి ఆయన మన రాష్ట్రానికి మంత్రి. అయినా సరే ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా సాధారణ ప్రయాణికుడిలా రైలు కోసం వేచి చూస్తున్నారు. ఆయనే మన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి. గురువారం విజయవాడ రైల్వేస్టేషన్లో ఇలా సాధారణ ప్రయాణికుడిలా రైలు కోసం వేచి చూస్తుండగా కెమెరా క్లిక్ మనిపించింది.

## నేడు మండలంలో మంత్రి గొట్టిపాటి పర్యటన

సంతమాగులూరు మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ శనివారం మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు స్థానిక పుట్ట వారి పాలెం అడ్డు రోడ్డు నందు గల గొట్టిపాటి అతిథి గృహంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లలచెరువు గ్రామంలో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొంటారని బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.





# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- లక్షాధికారులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- డిఆర్‌డిఏ సౌజన్యంతో 'కెనరా నారీ శక్తి' పేరుతో రుణ మేళా
- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: పొదుపు, ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన స్వయం సహాయక సంఘాల (ఎస్.హెచ్.జి) మహిళలు మరో అడుగు ముందుకేసి లక్షాధికారులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. 'కెనరా నారీ శక్తి' పేరుతో డి.ఆర్.డి.ఏ సౌజన్యంతో శుక్రవారం స్థానిక ఏ1 కన్వెన్షన్ హాలులో కెనరా బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన రుణమేళాలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కెనరా బ్యాంకు ప్రాధాన్యతా రంగ రుణ విభాగ (పి.సి) జనరల్ మేనేజర్ మమతా ఏ.జోషి, డి.ఆర్.డి.ఏ పి.డి వసుంధరలతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలనం చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.హెచ్.జి మహిళలు ఆర్థికంగా స్వశక్తితో నిలబడేలా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. అక్టోబరు నెలలోనే కెనరా రుణాల మంజూరు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఇతర బ్యాంకులు కూడా ముందుకు వచ్చి లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని ఆమె కోరారు. ఎస్.హెచ్.జి మహిళలు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారని, ఇటీవల విజయవాడ వరద బాధితులకు ప్రకాశం జిల్లా నుంచి పంపిన ఆహారం తయారీలోనూ వీరు చురుగ్గా వ్యవహరించారని కలెక్టర్ కొనియాడారు. కేవలం గంట వ్యవధిలోనే వందల సంఖ్యలో మహిళలు ముందుకు వచ్చి వంటల తయారీలో పాల్గొన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ విధంగా ఎస్.హెచ్.జి. మహిళలు అన్ని రంగాలలోనూ రాణించాలని కలెక్టర్ అభిలాషించారు. కెనరా బ్యాంకు రుణాల ద్వారా విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదిగిన పలువురు మహిళలను ఈ కార్యక్రమం లో సత్కరించారు. ఎస్.హెచ్.జి. మహిళలకు కెనరా బ్యాంకు తరపున మంజూరు చేసిన రూ 100కోట్ల బ్యాంకు రుణం చెక్కును అందించారు. కెనరా బ్యాంకు ఏ.జి.ఎం శశిధర్, డి.పి.ఎంలు డేవిడ్, సనీత, ఏ.పి.ఎంలు, సి.సిలు, 1000మంది ఎస్. హెచ్.జి. మహిళలు పాల్గొన్నారు. ఎస్.హెచ్.జి మహాళలను చైతన్య పరిచేలా ఈ కార్యక్రమంలో నిర్వహించిన బుర్రకథ ఆకట్టుకుంది.

# తెలుగుదేశం జెండా పేదలకు అండ

**ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి**

**ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జండా పేదల్లోకు అండ అని, తెలుగు ప్రజలు ఆత్మ గౌరవం ప్రపంచం నలుమూలల వ్యాపింప చేసింది టిడిపి అని తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉందంటే ఒక ధైర్యం, ఒక భరోసా టిడిపి పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆ భరోసా ఉంటుందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి లంకోజన్న పల్లి రోడ్‌లోని గొట్టిపాటి లక్ష్మి నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యకర్తలు సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 40 సంవత్సరాల క్రితం తెలుగు వారి ఆత్మగౌరవం కాపాడేందుకు దేశ విదేశాలలో తెలుగువారికి సముచిత స్థానం కలుగజేసిన వ్యక్తి. తొమ్మిది నెలల కాలంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి రాగలిగిన ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీఅని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అన్ని వర్గాల ప్రజల కలయికగా ప్రజల పార్టీగా తెలుగుదేశం ప్రజల గుండెల్లో గూడు కట్టుకుంది ఆనాడు. ఈనెల 26న తిరిగి సభ్యత్వానికి శ్రీకారం చుట్టడం ఒక శుభ పరిణామం అన్నారు. ప్రతి కార్యకర్త చెల్లించిన రుసుము మొత్తం తిరిగి కార్యకర్తలకు లబ్ధి చేకూరే విధంగా మన యువ నేత నారా లోకేష్ సరికొత్తగా ఆలోచించి ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టారు. చనిపోయిన ప్రతి ఒక్కరికి గతంలో రెండు లక్షల ఇన్సూరెన్స్ చెల్లించేవారు అయితే దానిని 5,00,000గా పెంచడం ఒక భరోసాగా చెప్పవచ్చు అంతేకాక మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు తక్షణ సహాయం కూడా అందిస్తున్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పేద పిల్లలకు విద్యను అందించడం ఇలా సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న పార్టీ మన తెలుగుదేశం పార్టీ. అందుకే ప్రతి కార్యకర్త సభ్యత్వం యొక్క అవసరాన్ని గుర్తించి సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాధారణ సభ్యత్వం గతంలో వలె వంద రూపాయలు మాత్రమేనని మరొక కొత్త విధానం ఏమిటంటే తెలుగుదేశం పార్టీ లక్ష రూపాయలు సభ్యత్వాన్ని తీసుకునే సరికొత్త కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టారు. కూటమి నేతలు నిర్లక్ష్యం వహించకుండా నిత్యం ప్రజల మధ్యకు వెళుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా ప్రతి క్రీయాశీలక సభ్యుడికి ప్రమాద బీమాను వర్తింపజేయనున్నారు.





# రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులను రేషన్ డీలర్లు సకాలంలో ప్రజలకు పంపిణీ చేయాలని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎన్ఫోర్సుమెంట్ డిటి రమేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ప్రతినెల ఒకటవతేది నుండి రేషన్ సరుకులు పంపిణీ చేయాలని ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు లబ్ధిదారుల నుండి ఫిర్యాదులు వస్తే కఠినచర్యలు తీసుకుంటామని బాధ్యతగా పనిచేసి ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సకాలంలో సమస్యలు లేకుండా అందించాలని తూనికలలో తేడాలు లేకుండా పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# 39.64 ఎకరాల భూమి వక్ఫ్‌బోర్డ్‌కు స్వాధీనం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: జిల్లా వక్ఫ్ బోర్డ్ ఆఫీసర్, సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని కెరాజు పాలెం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 304లో ఉన్న 39.64 ఎకరాల భూమిని తహశీల్దార్ వి.లావణ్య శుక్రవారం వక్ఫ్ బోర్డ్ ఇన్ స్పెక్టర్ షేక్ ఖుదువన్‌కు స్వాధీనం చేశారు. ఈ వ్యవసాయ భూమి చాలాకాలంగా ఇతర రైతులు అనుభవంలో ఉంది.తహశీల్దార్ వెంట ఎస్ఐ అంకమ్మ, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## మండలంలో పర్యటించిన కేంద్ర బృందం

సంతమాగులూరు మేజర్‌న్యూస్:

మండలంలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకం పనులను కేంద్ర పరిశీలన బృంద సభ్యులు శుక్రవారం మండలంలో పరిశీలించారు. మండలంలోని అడవి పాలెం వెల్లల చెరువు మక్కెన వారి పాలెం గ్రామాలలో జరిగిన పథకం కింద చేసిన పనులను బృంద సభ్యులు పరిశీలించారు.

సీసీ రోడ్ల నిర్మాణం మురుగు కాల్వ వ్యవస్థ నిర్మాణ పనులను పూడికచేత పనులను బృంద సభ్యులు పరిశీలించారు.

## సంక్షేమ పథకాలు ఆధార్‌తో అమలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆధార్ కార్డు ఉన్న అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు అవుతాయని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండల ంలోని పాతనందయపాలెం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఆధార్ శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో,ఆధార్ కార్డులో మార్పులు ,కొత్త ఆధార్ కార్డుల నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఆధార్ లేని గిరిజనులను గుర్తించి వారికి రేషన్ ,గృహం ,పెన్షన్ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, డిజిటల్ అసిస్టెంట్ ఎం.రత్నరాజు, కార్యదర్శి అట్ల మురళీకృష్ణారెడ్డి ,బీజేపీ నాయకులు షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి తమ ఆధార్‌ను అప్డేట్ చేసుకోవాలి: మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి తమ ఆధార్‌ను అప్డేట్ చేసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని నాలుగవ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్, వన్ స్టూడెంట్ నినాదంతో ప్రవేశపెట్టిన అపార్ కార్డ్ ఐడిని పొందాలని సూచించారు. అపార్ కార్డ్ పొం దడం ద్వారా విద్యార్థి విద్యా సమాచారం మొత్తం అందు లో నిక్షిప్తం అయి ఉంటుందన్నారు. విద్యార్థులు పొందే ఏ సర్టిఫికెట్ అయినా కార్యాలయాల చుట్టూ తిరగకుం డా, విద్యార్థుల సమగ్ర సమాచారం ఈ కార్డులో పొందు పరిచి ఉంటుందన్నారు. ఎల్కేజీ నుండి పీజీ వరకు చది వే విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ కార్డును అప్డేట్ చేయించుకుని, అపార్ పొందాలని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సత్సంగ శిక్షణ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మల్లవ రం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత వారి ఆధ్వర్య ంలో సత్సంగ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించునున్నట్లు విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు సోమ సుబ్బారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రెండు రోజుల పాటు మద్దిపాడు మండలం మల్లవ రం, వెంకటేశ్వర స్వామి దేవాలయం కేంద్రంగా నిర్వహించినట్లు, దేశభక్తి గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణ తరగతులు ఈనెల 26, 27వ తేదీన నిర్వహించి నట్లు తెలిపారు. శిక్షణ తరగతులను మహిళలకు బ్రాహ్మణ అన్నదాన కళ్యాణ మండపము నందు, పురుషులకు ఆర్యవైశ్య అన్నదాన కళ్యాణ మండపము నందు వేరు వేరుగా నిర్వహించినట్లు కేవలం ఈ కార్యక్రమం హిందూ ధర్మ బలోపేతం కొరకు కాగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలోప్రాంత సత్సంగ ప్రముఖులు సోమ సుబ్బారావు, కార్యదర్శి ఇనమనమెల్లూరి సీతారామయ్య, సహకార దర్శి ఈమని బలరాము, వేమూరి పెరుమాళ్, బోయపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థి దశ నుండి సమాజ సేవలో భాగస్వాములు కావాలని అమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఎం సత్యవతి పేర్కొన్నారు. శుక్రవారం బాపట్ల ప్రకాశం జిల్లాల హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సంస్థ, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి.ఐ.ప్రాజెక్టు డైరెక్టర్ బి.వి.సాగర్ అధ్యక్షతన అమ్మనబ్రోలులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విజ్ఞాన భారతి పాఠశాలలో హెచ్.ఐ.వి ఎయిడ్స్ సమూలన నిర్మూలన లక్ష్యంతో మీకు తెలుసా? ఐ.ఇ.సి. అవగాహన కార్యక్రమాల 8 అంశాలపై విద్యార్థిని విద్యార్థుల కు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎం.భారతి, విజ్ఞాన భారతి హై స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చెడు అలవాట్లు బానిసలు కాకుండా తమ అమూల్యమైన జీవితాన్ని కాపాడుకోవాలన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన కొరకు తగు సూచనల సలహాలు కొరకు జాతీయస్థాయిలో ఏర్పాటుచేసిన జాతీయస్థాయి టోల్ ఫ్రీ ఎయిడ్స్ 1097 ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపించకూ డదని వారి పట్ల ప్రేమ అభ్యర్థి కలిగా ఉండాలని పేర్కొన్నారు. తదనంతరం గ్రామంలో విద్యార్థి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరి విజ్ఞాన భారతి పాఠశాల ఉపాధ్యాయులు టి.విజయలక్ష్మి, విమోహన్ రావు, బి మహేష్ హెల్ప్ టిఐ నాగులప్పలపాడు ఔట్రిచ్ వర్కర్ ఎం.మల్లేశ్వరి, పిఈలు ఏం.దివ్య, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దేవాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహణ జరగాలి




వెలిగండ, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రతి పంచాయతీ లోని గ్రామ కన్వీనర్, సహ కన్వీనర్ల ఆధారంగా దేవాలయం లోని ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగాలని జిల్లా మహిళా సహ కన్వీనర్ గోవర్ధని తెలిపారు. స్థానిక పోలేరమ్మ దేవాలయం ప్రాంగణంలోని పేరం వారి సత్రం నందు గ్రామ కన్వీనర్ల అభ్యాస వర్గకు ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడు తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల వలన గ్రామాలలో హిందూ చైతన్యం, మతం మారకుండా ఉంటారని ఆమె గుర్తు చేశారు జిల్లా ధర్మప్రచారక్ అవిసినేని రమణయ్య మాట్లాడు తూ దేవాలయం కేంద్రంగా భజన, సత్సంగం, సామూహిక హారతి, నగర్ సంకీర్తన, ధార్మిక సమావేశం నిర్వహణ జరగడం వలన ఆ గ్రామాలలో ఆధ్యాత్మిక భావన, గ్రామాలు సుభిక్షంగా ఉంటాయి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి చల్లా లక్ష్మణ్ భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ఖండ ధర్మప్రచారక్ అచ్యుతరావు మండల కన్వీనర్లు నారాయణరెడ్డి, కొటికల కొండయ్య, పద్మావతి, రమాదేవి, పెంచలమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోలార్ కనెక్షన్లకు సబ్సిడీ, బ్యాంకు రుణ సౌకర్యం

ఒంగోలు, మేజర్‌న్యూస్: పీఎం సూర్యఘర్ కార్యక్రమంలో భాగంగా సౌర విద్యుత్ పథకం కింద విద్యుత్ కనెక్షన్ తీసుకునే వినియోగదారులకు సబ్సిడీతో పాటు బ్యాంకు రుణ సౌకర్యం అందిస్తామని ఎలక్ట్రికల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్ఈ కార్యాలయంలో విద్యుత్ శాఖ డీఈలు, వెండర్స్‌తో సోలార్ ఎనర్జీ వినియోగంపై వినియోగదారులకు అవగాహన కల్పించడంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్ఈ మాట్లాడుతూ, ప్రతి ఇంటిని సూర్యఘర్ పథకంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రకాశం జిల్లాలోని 71 సేక్షన్లలో 71 మంది సెక్షన్ ఆఫీసర్లు 150 మంది ఇతర సిబ్బంది బృందాలుగా ప్రతీ ఇంటికి వెళ్లి వినియోగదారులను చైతన్య పరుస్తారన్నారు. కిలోవాట్ పవర్ కోరుకునే వారికి రూ.30 వేలు, రెండు కిలోవాట్ పవర్ కోరుకునే వారికి రూ.60వేలు, మూడు కిలోవాట్లు విద్యుత్ కావాలనుకునే వారికి రూ.78 వేలు సబ్సిడీ ఇస్తారన్నారు. పీఎం సూర్యఘర్ పథకంలోకి వచ్చిన వారి మిగులు విద్యుత్ ను విద్యుత్ శాఖ కొనుగోలు చేసి బ్యాంకు అకౌంట్‌కు ఆ సొమ్మును జమ చేస్తారన్నారు. సోలార్ కనెక్షన్ తీసుకున్న వినియోగదారునికి ప్రస్తుతం ఉన్న ఎనర్జీ మీటర్ స్థానంలో బైడైవర్షన్ మీటరును పెడతారన్నారు. లక్ష రూపాయలకు రూ.80 వేలు బ్యాంకుకు రుణం ఇస్తుందని, మిగిలిన రూ.20 వేలు కట్టిన వెంటనే కనెక్షన్ ఇస్తారన్నారు. కార్యక్రమంలో డీఈలు అబ్దుల్ కరీం, హరిబాబు, శ్రీనివాసులు, వెండర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకారంలో బాలా త్రిపుర సుందరి దేవి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండలంలోవేల సంవత్సరాల నాడు స్వయంభూగా వెలసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారికి శుక్రవారం రోజున దేవస్థానం వారుప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మాసం రాబోతున్న తరుణంలో శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవిని శుక్రవారం రోజున భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలతో సాంప్రదాయబద్ధంగా నియమాలు పాటించి ఎవరైతే పూజలు చేసి నియమాలు పాటిస్తారో వారికి కోరిన కోరికలు తప్పనిసరిగా నెరవేరుతాయని ఆశాభావంతో శుక్రవారం రోజున అమ్మవారికి దేవస్థానం వారు భక్తుల ద్వారా ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చే విధంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొందరు అమ్మవారికి ఇష్టమైన నైవేద్యములు నివేదించి అనంతరం భక్తులకు ప్రసాదంగా పంచిపె ట్టారు కాగా అమ్మవారిని కోరిన కోరికలు కొంగుబంగారమై తీర్చే జగ న్మాతగా శుక్రవారం రోజున భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుం టారు. ఈ కార్యక్రమంలో దేవ స్థానం ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటు పాలంకప్రసాద్ శర్మ దేవస్థానం ఈవో చెన్నకేశవరెడ్డిలు దేవస్థానం సిబ్బంది అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారు.

## గూడెం వాసులకు ఉచిత మెగా వైద్య శిబిరం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో నల్లగుంట్ల గూడెం, పోతన్న గూడెం, అయ్యన్న కుంట, కొర్రప్రోలు, పెద్ద మంతనాల గూడెంలకు చెందిన చెంచు గిరిజనులకు నల్లగుంట్ల గూడెం నందు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరానికి డాక్టర్ శంకర్ రెడ్డి-మెడికల్ ఆఫీసర్, జనరల్ విభాగం, డాక్టర్ కవిత, డాక్టర్ లావణ్య, గైనకాలజీ డాక్టర్, గౌస్ మొహిద్దీన్ సిహెచ్ఓ, కొర్రప్రోలు వారు విచ్చేసి వైద్య శిబిరానికి హాజరైనటువంటి చెంచు గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించినారు. అవస రమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది. సుమారు 100 మంది పైగా గూడెం వాసులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, సబ్ డి.ఎఫ్.ఓ, దోర్నాల, ప్రసన్న జ్యోతి ఎఫ్.ఆర్.ఓ, కొర్రప్రోలు, అన్వర్ బాషా ఎఫ్.ఎస్.ఓ, ఫారెస్ట్ బీటు అధికారులు, డి.ఎన్.ఎం, ఏ.ఎన్.ఎం.లు, వైద్య సిబ్బంది హాజరయ్యారు.

## రేషన్ సక్రమంగా ఇవ్వాలి




కర్లపాలెం, మేజర్‌న్యూస్: రేషన్ కార్డుదారులందరికి రేషన్ సక్రమంగా అందజేయాలని సి ఎస్ డి డి ఫణికుమార్ అన్నారు.కర్లపాలెం మండల పరిషత్ సమావేశపు హాలులో ఎం డి యు, రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫణికుమార్ మాట్లాడుతూ ప్రతి రేషన్ కార్డుదారునకు కందిపప్పు, పంచదారను ప్రభుత్వం కేటాయించడం జరుగుతుందని 1 వ తారీకు నుంచి కార్డుదారులందరికి తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుందరమ్మ ,డి టి శ్రీదేవి ,ఆర్ ఐ సాంబయ్య ,డీలర్ల నాయకులు మందపాటి పరమానందకుమార్ ,వాకా శంకర్ ,సోమరౌతు శ్రీనివాసరావు, చెరుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు బియ్యం పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం తెలగపాలెం లోని నిరుపేద మహిళకు 10 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు.జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు చేస్తున్న అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సుభాని ,షేక్ ఇబ్రహీం, షేక్ హబీబ్ ,షేక్ జిలాని ,షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్స వాల లో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రమైన నిజాంపట్నం ఎస్సై కే .తిరుపతిరావు స్టేషన్ సిబ్బందికి ప్రస్తుత సమాజంలో పోలీసులు ఎదుర్కొ ంటున్న సమస్యలను అంశం గురించి వ్యాసర చన పోటీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అమర వీరు ల జీవితాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీ యాక్టీవ్స్‌కు పాల్పడితే కఠిన చర్యలు: సీఐ రామారావు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి రౌడీ షీటర్స్, రౌడీ యాక్టీవిటీస్‌కు పాల్పడితే వారి పై పూర్తి స్థాయిలో నిఘా ఉంచడం అయ్యిందని, ఏమైనా ఆ సంఘకిక చర్యలు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దర్శి సిఐ వై.రామారావు హెచ్చరించారు. ఎవరు అయిన బహిరంగ ప్రదేశాలలో మధ్యం సేవించి దారి న వచ్చే పోయే వారి పై అసభ్యకరంగా ప్రదర్శిస్తే వారి పై చర్యలు తీసుకుంటామన్నారు. కోడి పందెలు, జూదలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దర్శి ముండ్లమూరు, తాళ్లూరు మండలంలో పేకాటం ఆడటం, ఆడించిన వారిని గుర్తించటం జరిగింది. గ్రామ లలో ఆ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## కైపుకు రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ పదవి



దర్శి, మేజర్‌న్యూస్: నియోజక వర్గ పరిధిలోని తాళ్లూరు మండలం వితలాపురం గ్రామానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డికి రాష్ట్ర అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల సంఘం విభాగానికి చైర్మన్‌గా నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సి.వేణుగోపాల్ ఉత్తర్వులు జారీచేశారు. విజయవాడ ఆంధ్ర రత్న భవన్లో పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి చేతుల మీదగా నియామక పత్రాన్ని కైపు వెంకట కృష్ణా రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా కైపు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ తనకు రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవి కట్టబెట్టిన షర్మిలా రెడ్డి గారికి జీవితాంతం రుణపడి ఉంటానని రాష్ట్రంలో అలాగే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అలాగే ఈ పదవి రావటానికి సహకరించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులకు అర్ధమయ్యే రీతితో భోధించాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులకు సులభ రీతిలో అర్థం అయ్యేలా బోధించాలని మండల విద్యాశా ఖాధికారి జి.సుబ్బయ్య అన్నారు. బొద్దికూరపాడు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్సీ విఆర్)ను శక్రవారం వార్షిక తనిఖీలో బాగంగా తనిఖీ నిర్వహించారు. ఉపాధ్యాయులచే మాదిరి పాఠ్యాంశాలను బోధింప చేసారు. అన్ని రకాల రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేసారు. ఎంఈఓ -2 సుధాకర రావు తనిఖీలో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీమన్నారాయణ, సీఆర్పీ మారుతి, పరిశీలకులు పోలం రెడ్డి సుబ్బా రెడ్డి, ఉపాధ్యాయురాలు శ్రీదేవి పాల్గొన్నారు.

## పోలీసు విధులపై విద్యార్థులకు అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ అదేశాల మేరకు శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్భాగాంధీ విద్యార్థులకు స్థానిక పోలీసు స్టేషనులో హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ అవగాహన కల్పి ంచారు. ఈసందర్భంగా విద్యార్థులకు స్టేషన్ నిర్వాహణ, ఎఫ్ఐఆర్ రాసేవిధానం నమోదు చేయుట,నేరస్థుల విచారణ, అదేవిధంగా వైర్ లెస్ పనివిధానం, ఆయు ధా లు ఉపయోగించే విధానం, రికార్డులు తయారుచే యు ట, ప్రజలతో మాట్లాడుట,లాకప్ గది,ప్రజలకు రక్షణ భద్రత చర్యలు గురించి వివరించారు. అనంతరం పోలీ సుల విధులు, భాద్యతలను విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఓ సారూ.. ఇక్కడి చెత్తను తొలగించండి



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని కందులాపురం గ్రామపంచాయతీలో స్థానిక పద్మయ కోత మిషన్ సమీపంలో కంభం నుండి అర్ధవీడు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే చెత్త చేదారాలు వేసి డంపింగ్ యాడ్‌లా మార్చారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీలోని చెత్తను తీసుకొని వచ్చి అక్కడ డంప్ చేయడంతో ఆ ప్రదేశంలో పందులు, కుక్కలు సంచరించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని అంతేకాకుండా వాటిని కాల్చడం వల్ల వచ్చే పొగతో ద్విచక్ర వాహనదారులకు ఎంతో ఇబ్బందికరంగా ఉందని అక్కడి ప్రజలు అంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చెత్త చదారాలు కుళ్ళిపోయి అందులోంచి వచ్చే దుర్వాసన వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇళ్లకు సమీపంలో చెత్తను తీసుకొని వచ్చి అక్కడ వేయడం వలన మరి కొన్ని కొత్త కొత్త రోగాలకు తెరతీసే అవకాశం ఉంది కాబట్టి సంబంధిత పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి అక్కడి నుండి చెత్తని తొలగించాలని ఇకపై అక్కడ చెత్తను డంపు చేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా నిశ్చితార్థ వేడుక



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పలపాడు గ్రామానికి చెందిన డాక్టర్ దమ్ము బాలయ్య, లక్ష్మి కుమారుడు రాజు నిశ్చితార్థ వేడుకలు దర్శి గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముప్పలపాడు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కోటపాటి శేషయ్య, చదలవాడ బాల గురవయ్య, కలవకూరి శాంతరాజు, దమ్ము బాలయ్య, దమ్ము లక్ష్మి, దమ్ము రాజు, తీట్ల నారాయణ, కలకుంట్ల మాలకొండయ్య, తీట్ల లక్ష్మి నారాయణ, పెనుమాల బాల చెన్నయ్య, దమ్ము చెన్నకేశయ్య, కొటికల బాల చంద్ర, కొటికల చెన్నకేశవులు, కొటికల చెన్న కృష్ణయ్య, దమ్ము బాలచంద్ర, కొటికల బాల చెన్నయ్య, తీట్ల జస్వంత్, కొటికల లింగేశ్వరరావు, కొటికల చిన్న బాదుర్ల, కొటికల బాల వెంకటేశ్వర్లు, దమ్ము చెన్నయ్య, కొటికల శ్రీను, దమ్ము రాము, కోటపాటి చిన్న శేషు, కొటికల బాలబాదుర్ల తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు శిక్షణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగమల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పంగులూరి వారి పాలెం గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పొగాకు పంటపై శిక్షణా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో రైతులకు పొగాకుకి బదులుగా పత్యమాయ పంట సాగు అను అంశాలపై రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు. ప్రధానంగా పొగాకు పంటలకు అవసరాల సాగును పెంపొందించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఆహార ఉత్పత్తులకు ప్రస్తుతం జనాభాకి సరిపడా అందించాలంటే అపరాలు చిరుధాన్యాలు సాగు గణనీయంగా పెంచుకోవాలని ఆయన సూచించారు. అపరాలలో తీసుకువచ్చిన యాజమాన్ పద్ధతి గురించి రైతులకు క్షుణ్ణంగా శిక్షణలో అంశాలపై అవగాహన కల్పించినట్లు ఈ సందర్భంగా రైతులకు మరోసారి గుర్తు చేయడం జరిగింది అని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి తెలిపారు.

# పాలేటిపాడు రెవెన్యూ సదస్సులో 66 అర్జీలు




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గ్రామాలలో రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్టు మండల తాసిల్దార్ బి.జనార్ధన్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పాలేటి పాడు గ్రామంలో రెవెన్యూ సదస్సులు ఆ గ్రామ వీఆర్వో రాజేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంకు తాసిల్దార్ జనార్ధన్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారం కోసం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం అన్నారు. రెవెన్యూ పరిధిలో రైతులు పడే పరు సమస్యలు అవి ఇక్కడే పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు. ఈ గ్రామంలో ఏర్పాటు చేసిన 66 అర్జీలు క్షుణ్ణంగా పరిశీలించి త్వరలో ఈ సమస్యను పరిష్కారం మార్గం అయ్యేంతవరకు కృషి చేస్తామని రైతులకు భరోసా కల్పించారు. రెవెన్యూ పరిధిలో పలు సమస్యలపై ఎంఆర్ఓ దృష్టికి తీసుకువెళ్లారు స్పందించిన జనార్ధన్ మాట్లాడుతూ సమస్యను పరిష్కారం కోసం గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని వీలైనంత త్వరలో సమస్యకు పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. భూ సమస్యలపై ఎటువంటి గొడవలకు పాల్పడకుండా మీ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే ఆ సమస్య మార్గం కోసం ప్రయత్నం చేస్తామని తప్ప గొడవలకు పాల్పడవద్దన్నారు. గ్రామాల్లోని వీఆర్వోలు అందుబాటులో ఉంటారని రైతులు ఏ సమస్య వచ్చినా విఆర్ఓ దృష్టికి తీసుకుని వెళ్లాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# పోలీస్ విధులపై విద్యార్థులకు అవగాహన




తాళ్లూరు, మేజర్‌న్యూస్: పోలీసులు అందిస్తున్న సేవలపై విద్యార్థులకు ఎస్సై మల్లికార్జున రావు శుక్రవారం అవగాహన కల్పించారు. పోలీస్ అమర వీరుల వారోత్సవాల సందర్భంగా ఎబీసీ హైస్కూల్ విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఓపేన్ హౌస్ నిర్వహించారు. ఎస్సై మల్లిఖార్జున రావు మాట్లాడుతూ చిన్ననాటి నుండి పోలీసులు తమ సమాజం కోసం అందిస్తున్న సేవలపై అవగాహన కలిగి ఆపద సమయంలో, సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించుకోవాలని కోరారు. పోలీస్ స్టేషన్లో ఎఫ్ఎఆర్, వైర్ లెస్ సెట్, డయల్ 100, కంప్యూటర్ రూమ్స్, తుపాకీ, ఫిస్టోల్, పోలీసులు వారి హోదాలు, విధుల గురించి విద్యార్థులకు క్షున్నంగా వివరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం పాటు పడుతున్న పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అమర వీరులకు నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు కె.వెంకటేశ్వర రావు, సోషల్ ఉపాధ్యాయుడు కొండల రావు, వెంకట రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టు టౌన్ ఎస్ఐగా రాజా మోహన్ రావు, ట్రాఫిక్ ఎస్ఐగా అహరోను





మార్కాపురం, మేజర్ న్యూస్: పట్టణ టు టౌన్ ఎస్సైగా మొన్నటి వరకు ఇక్కడ శిక్షణ ఎస్సైగా పనిచేసిన ఎమ్.రాజ మోహన్ రావు, పట్టణ ట్రాఫిక్ ఎస్సైగా సీహెచ్ అహరోను నియామకం చేశారు.

## నేడు టీడీపీ సభ్యత్వ నమోదు



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం దర్శిలో శనివారం ప్రారంభం అవుతుందని పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు తెలిపారు. దర్శి టిడిపి కార్యాలయం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో దర్శి టిడిపి ఇన్చార్జ్ గొట్టి పాటి లక్ష్మి గారుపాల్గొంటారని తెలి పారు. కడియాల లలిత సాగర్ మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య పాల్గొంటా రని తెలిపారు టిడిపి కౌన్సిలర్స్, క్లస్టర్లు యూనిట్ ఇన్చార్జులు బూతు కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు, తెలుగు యువత టిడిపి సీనియర్ నాయకులు, పలు హోదాలలో ఉన్న నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## ఎయిడ్స్ బాధితులకు పౌష్టికాహారం




ఒంగోలు, మేజర్‌న్యూస్: లక్ష్మి కోటయ్య మెమోరియల్ సొసైటీ ద్వారా హెచ్ఐవితో బాధపడుతున్న వారికి ప్రతినెలా పౌష్టికాహారాన్ని అందజేసి వారికి అండగా నిలుస్తున్నామని సొసైటీ గౌరవ అధ్యక్షులు డి. ప్రేమ్ కుమార్ తెలిపారు. ఒంగోలు పాత మార్కెట్ సూర్యా టవర్స్ వద్ద ఉన్న లక్ష్మి కోటయ్య మెమోరియల్ సొసైటీ కార్యాలయంలో 10 మంది హెచ్ఐవి కలిగిన వారికి పౌష్టికాహారం అందించటం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మి కోటయ్య మెమోరియల్ సొసైటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ముఖ్యంగా హెచ్ఐవి మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధప డుతున్న వారికి ప్రతినెల పౌష్టికాహారం అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నా మని తెలి పారు. రానున్న రోజుల్లో సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘన శ్యాం, కిశోర్, సొసైటీ గౌరవ అధ్యక్షులు డి.ప్రే మ్ కుమార్, సెక్రెటరీ సి.హెచ్.వి. రాఘవ, అధ్యక్షులు శ్రీనుబాబు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే పోలీస్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి: ఎస్ఐ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు పోలీస్ చట్టాలు, ఇండియన్ పీనల్ కోడ్ గురించి తెలుసుకోవాలని ముండ్లమూరు ఎస్ఐ వై.నాగరాజు కోరారు. ముండ్లమూరులోని హైస్కూల్ విద్యార్థులకు పోలీస్ అమర్ వీరుల దినోత్సవం వేడుకలలో భాగంగా ఓపెన్ హౌస్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లోని లాకప్ రూమ్‌లు, రైటర్ గది, సెక్షన్‌లు గురుంచి వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యా ను నేర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత డీఎస్సీ శిక్షణ కొరకు దరఖాస్తు గడువు పొడిగింపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉచిత డీఎస్సీ శిక్షణ కొరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమాధికారి లక్ష్మా నాయక్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా నిరుపేద ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత వసతి, ఉచిత భోజనాది సదుపాయాలతో డీఎస్సీ శిక్షణను పేరు ప్రఖ్యాతలు గడించిన ప్రైవేటు శిక్షణ సంస్థలను గుర్తించి వాటి ద్వారా ఇప్పించవలెనని ఇందుకు సంబంధించి శిక్షణా సంస్థల యజమానులు, అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 25వ తేదీ తుది గడువుగా నిర్ణయించి ఉన్న విషయము విదితమే. కానీ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి మరికొంత కాలం గడువును పొడిగించవలెనన్న ఉద్దేశముతో ఈనెల 27వ తేదీ వరకు దరఖాస్తు చేసుకొనుటకు వీలుగా జ్ఞానభూమి వెబ్ పోర్టల్ నందు సేవలను అందుబాటులో ఉంచడం జరిగినది. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు, శిక్షణ సంస్థల యాజమాన్యాలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

## దీపావళికి ఉచిత గ్యాస్ పథకం వెలుగునిస్తుందా?

బాపట్ల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు ప్రకటిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం నిబంధనలు పూర్తిగా మాకు చేరలేదని అయినప్పటికీ ఎటువంటి నిబంధనలు జారీచేసిన అమలుకు అన్ని సిద్ధం చేసుకున్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఇ బీ విలియమ్స్ తెలిపారు. గడచిన తెదేపా ప్రభుత్వంలో దీపం పథకం వినియోగదారులకు, బిలో పవర్ టి లైన్ తెల్ల రేషన్ కార్డు కలిగిన వినియోగదారులకు, ఉజ్వల యోజన పథకం వినియోగదారులకు ఆయిల్ కంపెనీలతో సంప్రదించి అమలు చేయటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.పి ఎం ఎ వై పథకం కింద కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉజ్వల యోజన పథకం ద్వారా జిల్లాలో 17 వేలు గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ నిబంధనలు అనుసరించి పథకం కొనసాగించడం జరుగుతుందని అన్నారు జిల్లాలో 1123 రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర వస్తువుల సరఫరా జరుగుతుందని తెలిపారు. కొన్ని రేషన్ దుకాణాలు నడిపే యజమానులు మృతి చెందటం, కొందరు బాధ్య తలు వదిలి వేయటం వలన ,కొన్ని ఖాళీలు ఏర్పడ్డాయని తెలిపారు. ఇటీవల 800 కన్నా అధిక సంఖ్యలో రేషన్ కార్డులు ఉన్న రేషన్ షాపులను పునర్విభజన చేయాలని ప్రభుత్వం సూచించి ందని తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 182 రేషన్ షాపు ల డీలర్ల నియామకానికి కార్యాచరణ జరుగుతుం దని తెలిపారు. ఇప్పటికే షాపులను విచారిస్తున్నారని త్వరలో డీలర్ల నియామకం పూర్తవుతుందని విలియమ్స్ తెలిపారు.

## మండలంలో పర్యటించిన కేంద్ర బృందం

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలో జరిగిన జాతీయ ఉపాధి హామీ పథకం పనులను కేంద్ర పరిశీలన బృంద సభ్యులు శుక్రవారం మండలంలో పరిశీలించారు మండలంలోని అడవి పాలెం వెల్లల చెరువు మక్కెన వారి పాలెం గ్రామాలలో జరిగిన పథకం కింద చేసిన పనులను బృంద సభ్యులు పరిశీలించారు సీసీ రోడ్ల నిర్మాణం మురుగు కాల్వ వ్యవస్థ నిర్మాణ పనుల ను పూడికచేత పనులను బృంద సభ్యులు పరిశీలించారు.

# 27న శ్రీగిరిలో సుదర్శన హోమం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో సుదర్శన హోమం శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులచే శ్రీవారికి సువర్ణ అష్ట దళ పద్మ పాదార్చన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ఆలయ ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి శుక్ర వారం వెల్లడించారు. లోక కళ్యాణాన్ని విశ్వ శ్రేయస్సును ఆకాంక్షిస్తూ నిర్వహించే సుదర్శన హోమంలో పాల్గొన దలచిన భక్తులు 7981688677 నంబర్ ను సంప్రది ంచి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. శ్రీగిరి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త దివంగత ఆలూరు వేంకట రమణా రావు 71 వ జయంతి సందర్భంగా నిర్వహి ంచే ప్రత్యేక కార్యక్రమంలో భక్తులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు కోరారు. ఒంగోలుకు చెందిన దాసరి హరిప్రియ అనే భక్తురాలు శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మేల్ చాట్ వస్త్రాలను సమర్పించారు. ఆలయ నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# పొగాకు పంట నియంత్రణపై అవగాహన



మద్దిపాడు, మేజర్‌న్యూస్: పొగాకు రైతు పంట నియంత్రణపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని, సస్యరక్షణ చర్యలతో మేలు రకమైన పొగాకు నారు దిగుబడి వస్తుందని వెల్లంపల్లి పొగాకు బోర్డు కార్యనిర్వాహణ అధికారి కోవి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం కొలచన కోటలో పొగాకు నారుమళ్ళపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ హర్ష అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి వేలంకేంద్రం కార్యనిర్వహణ అధికారి కోవి రామకృష్ణ మాట్లాడుతూ మేలిమి రకం నారుకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు.పొగాకు వేలంకేంద్రం రైతు సంఘం అధ్యక్షులు అబ్బూరి శేషగిరిరావు మాట్లాడుతూ పొగాకు పంట తగ్గించి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. శనగ, మినుము, కంది, నువ్వు, పంటలపై రైతులు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు నారిపెద్ది వరహాల చౌదరి, రావి ఉమామహేశ్వరరావు, మండవ గోవిందరాజులు, ఎం.శ్రీరామ్ మూర్తి, బోడపాటి వెంకయ్య చౌదరి, ఐటిసి, జిపిఐ, తదితర కంపెనీల ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ మహిళలకు రక్షణ చట్టాలపై అవగాహన



దర్శి, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ మహిళలకు రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు మండల స్థాయిలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ భారతీ ఎ.ఎస్. డబ్ల్యూ రబియా బేగం, స్థానిక డిప్యూటీ తాసిల్దార్ వి.వెంకటేశ్వరరావు కృషి విజ్ఞాన కేంద్రం హోమ్ సైన్స్ శాస్త్రవేత్త టీ మానస వెలుగు సీసీ ఫణి బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సిహెచ్ భారతీ మాట్లాడుతూ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అంటే మహిళా సాధికారతలో ఒక భాగమని, మహిళలందరికీ ఆర్థిక సామాజిక ఆ సంగటి తరంగాలలో మహిళలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండా లని, బాలవివాహాలు వరకట్న నిషేధం అక్రమ రవాణా గృహహింస ఇటువంటి చట్టాలపై ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి ఉండాలని, స్త్రీ పురుష లింగ వివక్షత లేకుండా పిల్లల్ని పెంచాలని పని ప్రదేశాలలో లైంగిక వేధిం పులు అక్రమ రవాణా అత్యాచారాలు జరగకుండా ఉండా లని కోరారు. కల్పించిన నిర్భయ జాతీయ హెల్ప్ లైన్ నెంబ ర్ 14566 నిత్యవసర పరిస్థితు లలో ఈ నెంబర్‌కి కాల్ చేసి సహాయం పొందగలరని ఆమె పేర్కొన్నారు. డిప్యూటీ తాసి ల్దార్ వివెంకటేశ్వరరావు, ఎ.ఎస్.డబ్ల్యూ రబియా బేగం, సిసి ఫణి బాబు, మహిళలు, అంగన్వాడీ టీచర్లు, రైతులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత



బల్లికురవ, మేజర్‌న్యూస్: చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేయడం వలన బాలికలు శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, లైంగికంగా అనేక ఇబ్బందులకి గురవుతారని బాల్య వివాహాలు నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీడీవో కుసుమ కుమారి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాలల హక్కులు పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలనపై ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నేడు సమాజంలో ఆడపిల్ల పెళ్లి బరువుగా భావించి అనేక మంది తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు పిల్లల పెంపకం బరువుగా కాకుండా బాధ్యతగా గుర్తించి వారికి విద్యాబుద్ధులు నేర్పించి వారు ఉన్నత శిఖరాల అవరోహించేందుకు కృషి చేయాలి అన్నారు. వైద్యాధికారి మాట్లాడుతూ పిల్లల్లో 11 సంవత్సరాల వయసులో హార్మోన్స్ ఇన్ బ్యాలెన్స్‌లో ఉంటాయని ఈ వయసులో ప్రెగ్నెన్సీ వస్తే ఫిజికల్గా మెంటల్‌గా ఎదుగుదల లేక రక్తహీనతకు గురవుతారు అన్నారు. కొన్నిసార్లు తల్లి బిడ్డ మరణించే అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. సిడిపిఓ సుధా మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకై బాల్య వివాహాలు నిర్మూలనకు కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి కమిటీలు మీటింగ్ నిర్వహించి బాల్య వివాహాల వల్ల పిల్లలకు కలిగే నష్టాలను గ్రామాలలోని తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమేష్ బాబు,ఎంఆ ఫౌండేషన్ మండల బాధ్యులు హరిహర రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిడిఎన్ఎస్ పథకం ఈ దేవాలయానికి వర్తింపజేయండి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామం నందు గల శ్రీ ఆదిశేష యోగాశక్తి దేవస్థానము సుమారు 30 సంవత్సరాల క్రితం ఒక భక్తునికి స్వామి వారు సాక్షాత్కరించి తనకు ఒక దేవాలయం నిర్మించమని అనుజ్ఞ ఇవ్వడంతో గ్రామస్తులు సహకారంతో హరిహరుల సమేతంగా స్వామివారికి దేవాలయం నిర్మించుట జరిగింది. అప్పటినుండి స్వామి వారు కోరిన వారికి కొంగుబంగారమై భక్తుల కోర్కెలు తీరుస్తూ పూజలు అందు కొను చున్నారు.ప్రస్తుతం ఆలయం ఆదాయ వనరులు లేక గ్రామస్తులు చందాలు వేసుకొని కార్యక్రమాలు జరిపిస్తున్నారు ఇటీవల దేవాదాయ శాఖ ప్రవేశపెట్టిన ధూపదీప నైవేద్యం పథకం కింద ఈ దేవస్థానము చేర్చినట్లయితే ఇతరుల ప్రయాయం లేకుండా దేవాలయ కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిర్వహించగలము కావున ఈ దేవస్థానమును డిడిఎనఎస పథకం కింద మంజూరు చేయవలసిందిగా కోరారు శ్రీ ఆదిశేష యోగాశక్తి దేవస్థానం పాలక సభ్యులు.

## రసూల్‌కి దద్దాల వివాహ శుభాకాంక్షలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలోని జమాన్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ రసూల్‌కు ఇటీవల కాలంలో వివాహం జరిగింది. శుక్రవారం హనుమంతునిపాడు జడ్పిటిసి సభ్యులు కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కలసి రసూల్‌ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, మండల ఎస్సి నాయకులు గురుప్ర సాద్క కస్తాల బాలాజీ నియోజకవర్గ ఎస్సి నాయకులు కటికల వెంకటరత్నం, సీతా రామపురం వైస్ ప్రెసిడెంట్ షైక్ మహ బూబ్ బాషా, కందుల రమణారెడ్డి, షేక్ జిలాని, కూటగుండ్ల సర్పంచ్ గాలం రామకృష్ణ, వాలిచర్ల సర్పంచ్ కత్తి మరి యబాబు కొండారెడ్డిపల్లి ఎంపీటీసీ రాజు, సానికొమ్ము వెంకటరెడ్డి, తానిగుం డాల తిరుపతి రెడ్డి, గాయం వెంకట రెడ్డి, బైనబోయిన కాటంరాజు, దేవిరెడ్డి వెంకటరెడ్డి, కలికాయ్ నారాయణ, కత్తి లాజర్, గుడిపాటిపల్లి ఎంపీటీసీ పాపబత్తిన నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.